TELTEL/2016/69862

# జనం పవర్

తెలుగు దినపత్రిక

JANAM POWER

కరీంనగర్ మంగళవారం 02.09.2025 సంపుటి : 10 సంచిక : 96 పేజీలు : 12 వెల 05/-

Karimnagar Tuesday 02.09.2025 Volume : 10 Issue : 96 Pages : 12 Cost 05/-




## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



- సెప్టెంబర్ 10 తర్వాత నోటిఫికేషన్
- వివరాలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

3

## ఆఫ్ఘనిస్తాన్‌ను వణికించిన భూకంపం

- 9 మంది మృతి, 13 మందికి తీవ్ర గాయాలు
- భారత్, పాకిస్తాన్‌లోనూ ప్రకంపనలు

3

## సెప్టెంబరులో భారీ వర్షపాతం

- ఐఎండీ హెచ్చరిక



# చక్రబంధనంలో కేసీఆర్

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ ఎంక్వైరీ

### తప్పంతా ఆయనదేనని తేల్చిన ఘోష్ కమిషన్

**జనం పవర్, హైదరాబాద్ :**

మాజీ సీఎం కేసీఆర్ చక్రబంధనంలో ఇరుక్కున్నారా? .. కేసీఆర్ చుట్టూ కాళేశ్వరం ఉచ్చు బిగుసుకున్నదా? .. కాళేశ్వరం అవకతవకలపై కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ ఎంక్వైరీకి అప్పజెప్పడం వ్యూహాత్మకమానే.. సీబీఐ ఏం చేయబోతున్నది? ఇప్పటికే ఎన్‌డీఎస్ ఏ కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చింది. ఇక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కూడా ఇదే నివేదిక ఇచ్చింది. సీబీఐ ఈ కేసును నీరు గారిస్తే బీజేపీకి ఇబ్బంది. ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు

..మిగతా 2లో

కేసీఆర్‌కు వ్యతిరేకంగానే ఎన్డీఎస్ఏ రిపోర్ట్

సీబీఐ ఎంక్వైరీతో చిక్కులు తప్పవా?

ఇప్పటికే సాక్షాలు, ఆధారాలు సేకరించిన కమిషన్

కేసీఆర్, హరీశ్ రావు, ఈటలకు ఇబ్బందులు తప్పవా?

ఈటల కోసం ఎంక్వైరీని నీరుగారుస్తారా?

అప్పుడు బీజేపీ మీద విమర్శలు వచ్చే అవకాశం

వ్యూహాత్మకంగా సీబీఐ కి ఆదేశించిన కాంగ్రెస్

# కొందరి వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు

- కాళేశ్వరంలో చిన్నభాగం మాత్రమే కుంగింది
- కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు
- ఎంపీ సంతోష్, హరీశ్‌రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు
- రేవంత్ రెడ్డికి వాళ్లకి మధ్య లోపాయికారి ఒప్పందం
- రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్‌డ్‌గా సీబీఐకి అప్పగించాలనుకుంటున్నాడు
- సీబీఐ కాదు, ఇంకే ఎంక్వైరీ వేసిన కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారు



**జనం పవర్, హైదరాబాద్ :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా? అని ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

..మిగతా 2లో

## నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

- తెలంగాణలో వైద్య విద్యార్థులకు ఊరట
- సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు

2





# త్వరలో హైడ్రోజన్ బాంబు

- ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చాం
- త్వరలోనే మరింత శక్తిమంతమైన బాంబు పేల్చుతాం
- ఓటర్ అధికార్ యాత్ర ముగింపు కార్యక్రమంలో రాహుల్

**జనం పవర్, హైదరాబాద్ :**

ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ' ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు ప్రసంగించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపా కు

..మిగతా 2లో

## మణిపూర్ పర్యటనకు సిద్ధమైన మోడీ

- మెయిటీ, కుకీల హింస అనంతరం తొలి పర్యటన
- నిరాశ్రయులకు పరామర్శ, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం

3



## తేజస్ మార్క్ 1ఏ యుద్ధ విమానాలు సిద్ధం

- ఈ నెలాఖరులోగా అందుబాటులోకి
- వెల్లడించిన రక్షణశాఖ

2





## అడ్డాకులలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురి మృతి, ముగ్గురి పరిస్థితి విషమం

3

## గణేష్ నిమజ్జనంలో విషాదం

- ట్రాక్టర్ బోల్తాపడి నలుగురి మృతి

3









Contact: 96181 81112

# చక్రబంధనంలో కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



నిర్మించినప్పుడు ఆయనే ఆర్థిక మంత్రి. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఉన్నారు. మరి సీబీఐకి ఈటలకు వ్యతిరేకంగా ముందుకు వెళ్లగలదా? ఈ కేసులో ఎవర్ని అరెస్ట్ చేయబోతున్నారు? అన్న అంశాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. తెలంగాణలోని అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ వివాదాలు మరింత ముదిరిపోతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చుట్టూ ఈ ప్రాజెక్టు అవకతవకల ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించడం వ్యూహాత్మకమేనని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) మరియు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలు ప్రాజెక్టులో లోపాలను ఎత్తిచూపాయి. మరి సీబీఐ ఇప్పుడు ఏం చేయబోతుంది? ఈ కేసులో ఎవరు అరెస్ట్ అవుతారు? లక్ష కోట్ల అవినీతి నిజమేనా? ఇలాంటి అంశాలపై లోతుగా పరిశీలిద్దాం.

**కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి నిజమేనా?**

కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమైంది. ఇది గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం, దీని ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం. అయితే, మేడిగడ్డ బ్యారేజీలో పియర్‌లు కుంగిపోవడంతో వివాదం మొదలైంది. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం, డిజైన్ లోపాలు, నిర్మాణ లోపాలు, నిర్వహణ లోపాలు కారణమని తేలింది. ఈ లోపాలు మరమ్మతు చేయలేనంతగా ఉన్నాయని, బ్యారేజీలను పునర్నిర్మించాలని సూచించింది. ఇక జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కూడా అదే తీర్పునిచ్చింది. ఈ నివేదికలో కేసీఆర్‌ను నేరుగా బాధ్యుడిగా పేర్కొంది. ప్రాజెక్టు డిజైన్ మార్పులు, వ్యయం పెంచడం వంటివి అవినీతికి దారి తీశాయని ఆరోపించింది. ఘోష్ కమిషన్ రిపోర్ట్ జూలై 31, 2025న ప్రభుత్వానికి సమర్పించగా, ఆగస్టు 4న క్యాబినెట్ ఆమోదించింది.

**సీబీఐ దర్యాప్తు కోరడం వ్యూహాత్మకమేనా?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అవకతవకలను సీబీఐకి అప్పగించడం వెనుక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మారథాన్ చర్చ తర్వాత సీబీఐ దర్యాప్తును ప్రకటించారు. ఇది బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టే ప్రయత్నమే. సీబీఐ ఇప్పుడు ఏం చేయబోతుంది? ఈ ఏజెన్సీ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన ఆర్థిక అవకతవకలు, టెండర్లు, ఒప్పందాలు, డిజైన్ మార్పులపై లోతైన దర్యాప్తు చేపడుతుంది. ఇందులో భాగంగా అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నేతలను ప్రశ్నిస్తుంది. అవినీతి ఆధారాలు లభిస్తే అరెస్టులు జరగవచ్చు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, మాజీ మంత్రులు హరీశ్ రావు వంటి వారు రాడార్‌లో ఉన్నారు. బీజేపీ నేతలు సీబీఐ దర్యాప్తును డిమాండ్ చేస్తున్నారు కానీ, ఈటలపై దర్యాప్తు జరిగితే పార్టీకి ఇబ్బందికరమే.

**ఈటల పాత్ర బీజేపీకి ఇబ్బందికరమా?**

సీబీఐ ఈ కేసును నీరుగార్చితే బీజేపీకి ఇబ్బంది తప్పదు. ఎందుకంటే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా ఈ ప్రాజెక్టులో పాత్ర ఉంది. బీఆర్ఎస్ హయాంలో ఆయన ఆర్థిక మంత్రిగా ఉండి, బడ్జెట్ నిధులు విడుదల చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో ఈటలను కూడా బాధ్యుడిగా పేర్కొంది. ఆయన క్యాబినెట్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఈటల బీజేపీలో ఉన్నారు. మరి సీబీఐ ఆయనకు వ్యతిరేకంగా ముందుకు వెళ్తుందా? ఇది కీలక ప్రశ్న. కాంగ్రెస్ నేతలు లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారు. అయితే, ప్రాజెక్టు అసలు అంచనా వ్యయం 81,911 కోట్లే. కానీ, నిర్మాణంలో ఆలస్యాలు, డిజైన్ మార్పుల వల్ల వ్యయం 1.4 లక్షల కోట్లకు చేరుకున్నట్లు సీఏజీ నివేదిక చెబుతోంది. అవినీతి మాత్రం 2,600 కోట్ల వరకు ఉండవచ్చని కొన్ని రిపోర్టులు సూచిస్తున్నాయి. లక్ష కోట్ల అవినీతి అంటే అతిశయోక్తి కావచ్చు, కానీ ఆర్థిక లోపాలు మాత్రం స్పష్టమని విశ్లేషకులు అంటున్నారు. కేసీఆర్ హయాంలో తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు చేయడం అవినీతికి దారి తీసిందని ఆరోపణలు.

**ఎవరిని అరెస్ట్ చేయబోతున్నారు?**

ఈ కేసులో అరెస్టులు ఎవరినైనా? సీబీఐ దర్యాప్తు పూర్తి చేసిన తర్వాతే స్పష్టత వస్తుంది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటల వంటి నేతలతో పాటు కాంట్రాక్టర్లు, అధికారులు లక్ష్యంగా ఉండవచ్చు. బీఆర్ఎస్ నేతలు మాత్రం ఇది రాజకీయ కుట్ర అని ఆరోపిస్తున్నారు. కేటీఆర్ ఘోష్ నివేదికను 'ట్రాష్' అని పిలిచారు. బీజేపీ నేతలు తమ డిమాండ్ సఫలమైందని, వెంటనే సీబీఐకి లేఖ పంపాలని అంటున్నారు. కాంగ్రెస్ మాత్రం పారదర్శకత కోసమే ఈ నిర్ణయమని చెబుతోంది. మొత్తంగా, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణంగా మారాల్సింది పోయి, అవినీతి చిహ్నంగా మారింది. సీబీఐ దర్యాప్తు ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలి. రాజకీయాలు మాత్రం మరింత రసవత్తరంగా మారాయి. మరి ఈ కేసులో నిజంగానే కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తారా? సీబీఐ అంత పకడ్బందీగా ఆధారాలు సేకరిస్తుందా? అన్నది వేచి చూడాలి. ఈ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలంటూ కేసీఆర్, హరీశ్ రావు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు ప్రస్తుతం పెండింగ్ లో ఉంది. మరి ఏం జరబోతున్నదో వేచి చూడాలి.



# త్వరలో హైడ్రోజన్ బాంబు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ఓటరు అధికార్ యాత్ర'ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు.

బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు.

# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి



- **తెలంగాణలో వైద్య విద్యార్థులకు ఊరట**
- **సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు**

**జనం పవర్, హైదరాబాద్**

తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.

# ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం: సుప్రీంకోర్టు

**జనం పవర్, హైదరాబాద్**



బిహార్ లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ పై జరిగిన విచారణలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారించింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఫిర్యాదుల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని బిహార్ లీగల్ సర్వే అథారిటీకి ఆదేశాలు ఇచ్చింది.

సెప్టెంబర్ 30 తర్వాత కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీవరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇదే విషయాన్ని కోర్టు పిటిషనర్ల వద్ద ప్రస్తావించింది. కాగా.. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఈసీ విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ అంశంపైనే తాజా విచారణ జరిగింది. ముసాయిదా జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఈసీ తొలగించిన సంగతి తెలిసిందే. మరోవైపు పౌరసత్వంపై అనుమానాలున్న 3లక్షల మందికి నోటీసులు పంపించినట్లు తెలిపింది.

# తేజస్ మార్క్ 1ఏ యుద్ధ విమానాలు సిద్ధం



- **ఈ నెలాఖరులోగా అందుబాటులోకి**
- **వెల్లడించిన రక్షణశాఖ**

**జనం పవర్, హైదరాబాద్**

భారత వైమానిక దళం ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న తేజస్ మార్క్1ఏ యుద్ధవిమానాలు సిద్ధమయ్యాయి. ఈ తరగతికి చెందిన రెండు జెట్‌లను ఈ నెలాఖరులోగా వాయుసేనకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) అందజేయనుందని రక్షణ శాఖ కార్యదర్శి ఆర్.కె.సింగ్ తెలిపారు. ఆ తర్వాత అదనంగా 97 తేజస్ జెట్‌ల సేకరణకు ఆ సంస్థతో మరో ఒప్పందం కుదిరే అవకాశం ఉందన్నారు. మునుపటి కాంట్రాక్టు కింద తేజస్ మార్క్1ఏ జెట్‌ల సరఫరాలో జరుగుతున్న జాప్యంపై భారత వాయుసేన ఇప్పటికే ఆందోళన వ్యక్తంచేసింది. రూ.48వేల కోట్ల విలువైన ఈ ఒప్పందం 2021 ఫిబ్రవరిలో కుదిరింది. ఈ యుద్ధవిమానాలకు ఇంజిన్లను సరఫరా చేయడంలో అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ జాప్యం చేయడం ఇబ్బందికరంగా మారింది. గతవారం రూ.67వేల కోట్లతో అదనంగా 97 తేజస్ మార్క్1ఏ యుద్ధవిమానాల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే పూర్తిస్థాయి ఆయుధాలతో ఈ శ్రేణికి చెందిన రెండు తేజస్‌లను అందించాకే కొత్త కాంట్రాక్టును ఖరారు చేస్తామని హెచ్ఏఎల్‌కు స్పష్టంచేసినట్లు ఆర్.కె.సింగ్ తెలిపారు. రాడార్, భారత ఆయుధాలను అనుసంధానించడం ద్వారా ఈ యుద్ధవిమానాలను హెచ్ఏఎల్ మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా అది సుఖోయ్30ఎంకేఐ తరహాలో వాయుసేనకు ప్రధాన అస్త్రంగా మారుతుందని పేర్కొన్నారు. తేజస్‌లను చేర్చాక కూడా వైమానిక దళంలో యుద్ధవిమానాల కొరత ఉంటుందని, దాన్ని పూడ్చడానికి ఇతర అవకాశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. పాతబడిపోయిన మిగ్21ల స్థానంలో తేజస్ మార్క్1ఏలను చేరుస్తున్నారు. భారత వాయుసేన వద్ద ఇప్పటికే 38 తేజస్ మార్క్1 యుద్ధవిమానాలు ఉన్నాయి.

# కొందరి వల్లే కేసీఆర్ కు చెడ్డపేరు



(మొదటి పేజీ తరువాయి)

కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్న భాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

'' కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు , సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు ( వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీప్లాన్‌డ్‌గా సీబీఐ పేరు చెప్పారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండి. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే ఎంక్వైరీ వేసిన కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారు'' అని ధీమా వ్యక్తం చేశారు.

# సీబీఐ పెండింగ్ కేసులు 7,072

**జనం పవర్, హైదరాబాద్**

కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉందని కేంద్ర నిఘా కమిషన్(సీవీసీ) వార్షిక నివేదిక వెల్లడించింది. దీనిలో 379 కేసులు 20 ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉండటం గమనార్హం. ఆదివారం విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్‌లో ఉన్నాయి. మూడేళ్ల నుంచి ఐదేళ్లలోపు 791 కేసులు, ఐదు నుంచి పదేళ్లలోపు 2,115 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పదేళ్లకు పైగా 2,281 కేసులు, 20 ఏళ్లకు పైగా 379 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని పేర్కొంది. సీబీఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు, సవరణలు సుప్రీంకోర్టు, పలు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 20 ఏళ్లకు పైగా 606 కేసులు, 15 ఏళ్లకు పైగా 1,227 కేసులు, 10 ఏళ్లకు పైగా 2,989 కేసులు, ఐదేళ్లకు పైగా 4,059 కేసులు, రెండేళ్లకు పైగా 1,118 కేసులు, ఏడాదికి పైగా 2,441 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. గతేడాది 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి. వీటిలో 392 రెండు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు దోషులుగా, 154 మంది నిర్దోషులుగా తేలారు. 77 కేసులను వివిధ కారణాలతో కొట్టేశారు. 2023లో 71.47గా ఉన్న నేరారోపణ రేటు 2024లో 69.14గా ఉంది. 2024లో సీబీఐ 807కేసులు నమోదు చేసింది. వీటిలో 674 సాధారణ కేసులు, 133 ప్రాథమిక విచారణ కేసులు ఉన్నాయి. ఆదాయానికి మించి ఆస్తులున్నందుకు 43 కేసులు నమోదుచేసింది. 807 కేసుల్లో 111 కేసులను రాజ్యాంగ న్యాయస్థానాల ఆదేశాల మేరకు, 61 కేసులను రాష్ట్ర ప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన సూచనల సూచనల ఆధారంగా తీసుకుంది. 2024లో 1,005 కేసుల్లో సీబీఐ దర్యాప్తు పూర్తిచేసింది. అవినీతి నిరోధక చట్టం కింద 2024లో 502 కేసులు నమోదయ్యాయి. ఈ కేసులు నమోదైన వారిలో 221 మంది గెజిటెడ్ అధికారులు సహా 859 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఇలా పలు కేసుల్లో జాప్యం జరగడానికి సిబ్బంది కొరత, అధికారుల నుంచి ప్రాసిక్యూషన్ మంజూరు చేయడంలో ఆలస్యం వంటివి కారణాలుగా పేర్కొంది.

# మణిపూర్ పర్యటనకు సిద్ధమైన మోడీ

- మెయిటీ, కుకీల హింస అనంతరం తొలి పర్యటన
- నిరాశ్రయులకు పరామర్శ, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం

**జనం పవర్, హైదరాబాద్ :**

2023లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య జాతి హింస చెలరేగిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. ఆయన పర్యటన సెప్టెంబర్ రెండవ వారంలో ఉండే అవకాశముందని సమాచారం. ఈ సందర్భంగా ప్రధాని ఇంఫాల్‌తో పాటు హింసకు తీవ్రంగా గురైన చురాచంద్‌పూర్ జిల్లాను కూడా సందర్శించి, నిరాశ్రయ శిబిరాల్లో ఉన్న ప్రజలను కలిసే అవకాశం ఉంది. ప్రధాని పర్యటనలో భాగంగా అనేక కొత్త మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించడంతో పాటు, కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. పర్యటన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్రంలో గట్టి భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. శాంతి వాతావరణం కొనసాగేందుకు కేంద్రం నుంచి కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.


250కి పైగా మృతి, వేలాది నిరాశ్రయులు

2023 మేలో మెయిటీ కమ్యూనిటీకి షెడ్యూల్డ్ ట్రైబ్ హోదా ఇవ్వాలన్న డిమాండ్‌పై కుకి కమ్యూనిటీ నిరసన చేపట్టగా, ఆ తర్వాత హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ హింసలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, సుమారు 60 వేల మంది ప్రజలు ఇళ్లను విడిచి సహాయ శిబిరాల్లో నివసించాల్సి వచ్చింది. పరిస్థితి అదుపులోకి రావడానికి కేంద్రం పెద్ద ఎత్తున భద్రతా దళాలను మోహరించింది. తీవ్రమైన ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించగా, ఆగస్టులో దీనిని మరో ఆరు నెలల పాటు పొడిగించారు. రాష్ట్రపతి పాలన విధించడం ఆలస్యం చేశారని, ఇది ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘన అని కాంగ్రెస్ పార్టీ విమర్శించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో శాంతి నెలకొల్పేందుకు ఇది అవసరమని స్పష్టం చేసింది.

**మోడీ శాంతి సంకేతం**

మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేన్ సింగ్‌పై పార్టీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. అనంతరం 21 నెలల గందరగోళం తర్వాత ఫిబ్రవరి 13, 2025న రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. ఇప్పటికే హోంమంత్రి అమిత్ షా మణిపూర్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఇప్పుడు ప్రధాని మోడీ పర్యటనతో శాంతి ప్రక్రియ మరింత బలపడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. నిరాశ్రయ శిబిరాల్లో ఉన్న ప్రజలను కలవడం, వారికి భరోసా ఇవ్వడం ద్వారా మోడీ రాష్ట్ర ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి.



## ఆఫ్ఘనిస్తాన్‌ను వణికించిన భూకంపం

- 9 మంది మృతి, 13 మందికి తీవ్ర గాయాలు
- భారత్, పాకిస్తాన్‌లోనూ ప్రకంపనలు

**జనం పవర్, హైదరాబాద్ :**

ఆఫ్ఘనిస్తాన్ ఆగ్నేయ ప్రాంతంలో ఆదివారం రాత్రి భారీ భూకంపం సంభవించి భయాందోళనలు నెలకొన్నాయి. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపిన ప్రకారం, ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0గా నమోదైంది. 8 కిలోమీటర్ల లోతులో ఉద్భవించిన ఈ భూకంపం జలాలాబాద్‌కు తూర్పుఈశాన్యంగా సుమారు 27 కిలోమీటర్ల దూరంలో సంభవించింది. స్థానిక అధికారుల సమాచారం ప్రకారం, ఈ ప్రకంపనల కారణంగా కనీసం 9 మంది మరణించగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు నంగర్హార్ ప్రజారోగ్య శాఖ ప్రతినిధి నకిబుల్లా రహీమి వెల్లడించారు.భూకంపం ప్రభావం భారత్, పాకిస్తాన్ దేశాల్లోనూ తీవ్రంగా అనుభవించబడింది. ఢిల్లీఎన్‌సిఆర్, నోయిడా సహా పలు ప్రాంతాల్లో భూకంప ప్రకంపనలు నమోదయ్యాయి. ఆకస్మిక ప్రకంపనలతో ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటికొచ్చి రోడ్లపైకి చేరి భయాందోళనకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో కూడా భూకంపం ప్రభావం కనిపించింది. అక్కడ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ప్రస్తుతం పరిస్థితిని అదుపులో ఉంచేందుకు స్థానిక ప్రభుత్వాలు, రక్షణ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి. నిపుణుల ప్రకారం, ఆఫ్ఘనిస్తాన్ భూకంప ప్రభావానికి అధికంగా గురయ్యే ప్రాంతాలలో ఒకటని, ఈ తరహా ప్రకంపనలు తరచూ సంభవించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ తాజా ఘటన మరోసారి ప్రజలను భయాందోళనకు గురిచేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



- సెప్టెంబర్ 10 తర్వాత నోటిఫికేషన్
- వివరాలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

**జనం పవర్, హైదరాబాద్ :**

తెలంగాణలో చాలా కాలంగా వాయిదా పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇక తెరలేవనుంది. వచ్చే వారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 10 తర్వాత ఎప్పుడైనా షెడ్యూల్ వెలువడవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నట్లు సమాచారం. తొలి దశలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయి. అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండో విడతలో నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం వేగవంతం చేస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుపై చర్చ కొనసాగుతోంది. ఈ బిల్లుకు ఆమోదం లభించిన తర్వాతే ఎన్నికల ప్రక్రియను ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా తయారీ పనులు ప్రారంభించింది. సెప్టెంబర్ 4 లేదా 5న ముసాయిదా జాబితా విడుదల కాగా, అభ్యంతరాల పరిశీలన అనంతరం సెప్టెంబర్ 8 లేదా 9న తుది జాబితా ప్రకటిస్తారు. గత ఏడాదిన్నరగా రాష్ట్రంలో పాలక మండళ్లు లేకపోవడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం కాలేకపోవడం వల్ల అభివృద్ధి పనులు ఆగిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని భావిస్తున్నారు. ఇకపోతే, హైకోర్టు కూడా సెప్టెంబర్ 30లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## సెప్టెంబరులో భారీ వర్షపాతం ఐఎండీ హెచ్చరిక

**జనం పవర్, హైదరాబాద్ :**



దేశంలో సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. సాధారణంగా ఈ నెలలో 167.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుందని, అయితే ఈ ఏడాది 109 శాతం అధికంగా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా వెల్లడించారు. ఈ వర్షాల ప్రభావంతో ఉత్తరాఖండ్‌లో నదులు ఉప్పొంగి ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా దక్షిణ హర్యానా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లలో కూడా వర్షాల ప్రభావం వల్ల సాధారణ జీవనానికి అంతరాయం కలగవచ్చని తెలిపారు. 1980 తర్వాత సెప్టెంబరులో దేశంలో వర్షపాతం పెరుగుతున్న ధోరణి కనిపిస్తోందని, అయితే 1986, 1991, 2001, 2004, 2010, 2015, 2019 సంవత్సరాల్లో మాత్రం వర్షాలు తక్కువగా కురిసినట్లు మోహపాత్రా వివరించారు. ఈసారి పశ్చిమ మధ్య, వాయవ్య, దక్షిణ భారతంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలు మరియు పశ్చిమ తీర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని చెప్పారు. జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా 743.1 మి.మీ. వర్షపాతం నమోదైందని, ఇది దీర్ఘకాలిక సగటు 700.7 మి.మీ కంటే 6 శాతం ఎక్కువని తెలిపారు. జూన్‌లో 9 శాతం, జూలైలో 5 శాతం, ఆగస్టులో 5.2 శాతం అధిక వర్షాలు కురిశాయని చెప్పారు. మొత్తం మూడు నెలలలోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని వివరించారు.

## అడ్డాకులలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురి మృతి, ముగ్గురి పరిస్థితి విషమం

**జనం పవర్, హైదరాబాద్ :**

కర్నూలు జిల్లా అడ్డాకుల మండలం కాటవరం వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అతివేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు గుర్తించారు. బస్సు అధిక వేగంతో వెళ్తుండగా లారీని ఢీకొట్టడం వల్ల వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతింది. గాయపడిన వారిని స్థానికులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్థులు చెబుతున్న వివరాల ప్రకారం, బస్సులో ప్రయాణికులు ఎక్కువ మంది లేరు. లేకపోతే ప్రాణనష్టం మరింత ఎక్కువయ్యేదని వారు పేర్కొన్నారు. ఈ ఘటనతో కాటవరం పరిసరాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశారో చెప్పండి

- డిప్యూటీ సీఎం పవన్‌కు పేర్ని నాని సూటి ప్రశ్న

**జనం పవర్, హైదరాబాద్ :**



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. స్టీల్ ప్లాంట్ కోసం అన్నీ చేశామని చెప్పుకుంటూ తిరుగుతున్న పవన్ కళ్యాణ్ నిజంగానే ఆ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించారంటే, వేలాది మంది కార్మికుల మధ్య విజయోత్సవాలు జరుపుకోవాల్సి వచ్చేదని ఆయన ఎద్దేవా చేశారు. పేర్ని నాని మాట్లాడుతూ, "ఆ సమయంలో అర్జీలు తీసుకోవటానికి విశాఖకు వెళ్ళానని చెబుతున్నారు, మరి ఇప్పుడు ఎందుకు వెళ్లడం లేదు? కనీసం విజయవాడలోనైనా అర్జీలు సేకరించలేరా?" అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పవన్ కళ్యాణ్ ఏ పని అయినా చేస్తారని మండిపడ్డారు.

**మోడీ, అమిత్ షాతో చనువుంటే సమస్యలెందుకు తీర్చరు?**

పవన్ నోవాటెల్ హోటల్‌కు వెళ్లడం వెనుక కారణం ఏమిటని పేర్ని నాని ప్రశ్నించారు. ప్రధానికి ఫోన్ చేస్తానని, అమిత్ షాను "అమిత్ భాయ్" అని పిలిచేంత సాన్నిహిత్యం ఉందని చెప్పే పవన్ కళ్యాణ్, నిజంగా ఆ పరిచయాన్ని ప్రజల కోసం ఉపయోగించలేరా అని నిలదీశారు. "విశాఖ ఉక్కు ప్లాంట్‌కి ఒక మైన్ అలాట్ చేయమని మోడీ, అమిత్ షాను అడగలేరా? 42 విభాగాల ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేయించే ధైర్యం మీకు లేదా?" అని ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా పవన్ కళ్యాణ్ పట్టించుకోవడం లేదని పేర్ని నాని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఇంతటి ఎరువుల సమస్య ఏనాడూ రాలేదని, యూరియా కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఇప్పుడు వచ్చిందని వ్యాఖ్యానించారు. "మోడీ, అమిత్ షాలకు ఫోన్ చేసి యూరియా అందించమని అడగలేరా? మీటింగుల్లో ఉపన్యాసాలు ఇచ్చే బదులు మీ నియోజకవర్గంలో రైతుల బాధలు తీరుస్తే మేలు" అని అన్నారు.

**పవన్ రాజకీయ వైఖరిపై విమర్శలు**

న్యూట్రలిస్ట్, లెఫ్టిస్ట్, రైటిస్ట్ అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు యూనివర్సలిస్ట్‌గా మారిపోయారని పేర్ని నాని విమర్శించారు. దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. "జనసేన కార్యకర్తలకు సర్దుకోవాలని చెబుతున్న పవన్ కళ్యాణ్, నిజంగా మీరు సర్దుకున్నారా? మీ అన్నను ఎమ్మెల్సీ చేసి రేపు మంత్రిని చేయబోతున్నారనే వాదన వస్తోంది" అని ఆరోపించారు. నాదెండ్ల మనోహర్, దుర్గేష్‌లకు మంత్రి పదవులు ఇవ్వకుండానే సర్దుకోవచ్చుకదా అని నిలదీశారు. ఎక్కడికెళ్లినా జెండాలు మోపించడం తప్ప అసలు సర్దుకోవడం మీకు రాదని పేర్ని నాని విమర్శించారు. చివరగా, "మీ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటో ఒక్కసారి ప్రజల ముందే చర్చించుకుందాం" అంటూ పవన్ కళ్యాణ్‌ను సవాల్ విసిరారు.



## ఉప రాష్ట్రపతి ఎన్నికలపై జగన్ క్లారిటీ

**జనం పవర్, హైదరాబాద్ :**

ఉప రాష్ట్రపతి ఎన్నికల వేళ వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ తన పార్టీ నిర్ణయాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఫోన్ చేసి మద్దతు కోరిన సందర్భంలో, ముందుగానే ఎన్డీఏ అభ్యర్థిని సమర్థిస్తామని హామీ ఇచ్చామని, అందువల్ల తమ వైఖరి మారబోదని జగన్ ఆయనకు స్పష్టంచేశారు. జగన్ మాట్లాడుతూ, "వ్యక్తిగతంగా సుదర్శన్ రెడ్డిని ఎంతో గౌరవిస్తాను. ఆయన న్యాయవ్యవస్థలో అద్భుతమైన సేవలు అందించారు. అయితే మేము ముందే ఎన్డీఏ నాయకులతో చర్చలు జరిపి, మద్దతు ఇస్తామని అంగీకరించాం. కాబట్టి ఈ ఎన్నికల్లో మద్దతు మార్పు సాధ్యం కాదు" అని తెలిపారు. అలాగే తన నిర్ణయాన్ని అపార్థం చేసుకోవద్దని, లేదా ఇతర కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాజకీయ హంగులు లేకుండా పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాలని అన్నారు.

**రాజకీయ వర్గాల్లో చర్చ**

జగన్ స్పష్టమైన ఈ వైఖరి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ మరోసారి కేంద్రానికి దగ్గరవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, సుదర్శన్ రెడ్డి పట్ల వ్యక్తిగత గౌరవాన్ని వ్యక్తం చేసినప్పటికీ, రాజకీయంగా తీసుకున్న నిర్ణయం వేరుగా ఉండటం జగన్ వ్యాఖ్యల్లో ప్రతిఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ తీసుకున్న ఈ స్థానం జాతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారితీయవచ్చని భావిస్తున్నారు.

## గణేష్ నిమజ్జనంలో విషాదం

- ట్రాక్టర్ బోల్తాపడి నలుగురి మృతి

**జనం పవర్, హైదరాబాద్ :**



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పు తాళ్ళు గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా విషాదం చోటు చేసుకుంది. ఆనందోత్సాహంగా సాగుతున్న ఊరేగింపులో అకస్మాత్తుగా జరిగిన ప్రమాదం గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. నిమజ్జనం కోసం వెళ్తున్న ట్రాక్టర్ నియంత్రణ కోల్పోయి బోల్తా పడటంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతులను తూర్పు తాళ్ళు గ్రామానికి చెందిన తిరుమల నరసింహామూర్తి, జి. మురళి, ఇమన సూర్యనారాయణ, దినేష్‌లుగా గుర్తించారు. గాయపడిన వారిని తక్షణమే నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఘటన స్థలానికి మొగల్తూరు పోలీసులు చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత రానున్నదని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా గణేష్ నిమజ్జనం ఉత్సవంలో ఉత్సాహం క్షణాల్లో విషాదంగా మారింది. కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమవుతున్నారు. పండగ సందర్భంగా ఇంత పెద్ద ప్రమాదం జరగడం అందరినీ కలిచివేసింది. స్థానికులు చెబుతున్న ప్రకారం ట్రాక్టర్‌లో అధిక సంఖ్యలో యువకులు ప్రయాణించటం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఈ సంఘటనతో తూర్పు తాళ్ళు గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున చేరుతున్నారు.



# బీసీ బిల్లు అమలు హర్షనీయం...

- **కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య ముదిరాజ్...**

**జనం పవర్ బెజ్జంకి సెప్టెంబర్ 1**

రాష్ట్ర శాసనసభలో వెనుకబడిన తరగతుల వారికి 42 శాతం బిల్లు అమలు హర్షణీయమని బెజ్జంకి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య ముదిరాజ్ పేర్కొన్నాడు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్ల సీలింగు ఎత్తివేసి 50% మించకుండా బీసీ బిల్లు రాష్ట్ర శాసనసభలో ఆమోదానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు. బీసీ బిల్లు అమలుకు సహకరించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కరిగే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా జెడ్పి చైర్మన్లు, ఎంపీపీలు వెనుకబడిన తరగతుల వారు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాడు.

# పోలీసుల పహారాలో యూరియా పంపిణీ



**జనం పవర్ బెజ్జంకి సెప్టెంబర్ 1**

బెజ్జంకి మండల కేంద్రంలోని సహకార సంఘంలో సోమవారం పోలీసుల పహారా మధ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు. సహకార సంఘంలో యూరియా వస్తుందని తెలుసుకున్న బెజ్జంకి మండల రైతులు పెద్ద ఎత్తున అర్ధరాత్రి నుండి వచ్చి క్యూలో నిలబడ్డారు. వర్షం కురిసినప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండా యూరియా కోసం క్యూలో నిలబడ్డారు. అధికారులు సకాలంలో సహకార కేంద్రానికి చేరుకోలేదు. ఎట్టకేలకు సహకార సంఘం సిబ్బంది వచ్చి యూరియా కోసం రైతులకు టోకెన్లు ఇచ్చే క్రమంలో సహనం కోల్పోయి రైతుల మధ్య తోపులాట జరిగింది. సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు జోక్యం చేసుకొని పోలీసులకు, సహకార సంఘం సిబ్బందికి, వ్యవసాయ అధికారికి తగు సూచనలు చేశారు. చైర్మన్ సూచన మేరకు రైతుల మధ్య కాసింత తోపులాట సద్దుమనిగింది. సజావుగా పోలీసుల పహారాలో ఒక్కొక్కరికి యూరియా ఇచ్చేందుకు టోకెన్లను ఏవో సంతోష్ స్వయంగా పంపిణీ చేశాడు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు




- **ఉదయం నుంచి భారీ క్యూ లైన్**
- **నార్కెట్పల్లి అద్దంకి హైవేపై భారీ ధర్నా**

**జనం పవర్ మాడుగులపల్లి సెప్టెంబర్ 1;**

ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతన్న యూరియా కోసం ఇబ్బందులు పడక తప్పడం లేదు.గత కొన్ని రోజులుగా యూరియా కొరత కారణంగా రైతులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా బహిరంగ మార్కెట్లో యూరియా కొరత కారణంగా వ్యాపారులు ఇతర పెస్టిసైడ్ మందులకు లింకు పెడుతూ యూరియాను అధిక ధరలకు అమ్ముతుండడంతో రైతులు యూరియా కోసం సహకార సంఘాల వైపు పరుగులు పెడుతున్నారు. మాడుగులపల్లి మండల కేంద్రంతో పాటు కనేకల్లు గ్రామంలో సహకార సంఘానికి సోమవారం యూరియా అందుబాటులో ఉందని తెలుసుకున్న పరిసర గ్రామాలకు రైతులు ఒక్కసారిగా భారీ క్యూ లైన్ కట్టారు. క్యూలో నిలబడిన యూరియా దొరకడం లేదని రైతులు ఆగ్రహించి మండల కేంద్రంలో నార్కట్పల్లి అద్దంకి హైవేపై భారీ ధర్నాకు దిగారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండల కేంద్రానికి సరిపడా యూరియా అందించాలని, బ్లాక్ లో యూరియా దొరుకుతుంది కానీ పిఎసిఎస్ కేంద్రాలలో దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రోడ్డుపై ఇరువైపుల భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

- **బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే 42 శాతం రిజర్వేషన్లు**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1 :**



వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సవాలు బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే 42 శాతం రిజర్వేషన్లు అని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం ప్రధాన కూడలి నందు రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం నిరంతరం శ్రమిస్తూ కృషి చేస్తున్న జాతీయ నాయకులు రాహుల్ గాంధీ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి,మంత్రి వర్గానికి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు , విద్య ,ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తించేలా సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం తర్వాత నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టారు అని అన్నారు.బలహీన వర్గాల ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది అని తెలిపారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమయిందని అన్నారు. ఇప్పటికైనా బిజెపి, బీఅర్ఎస్ పార్టీలో ఉన్న బడుగు బలహీనవర్గాల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అని అన్నారు. ఓబీసీలు ఉన్న ప్రతి రాజకీయ పార్టీ బిజెపి పార్టీ విధానాలకు ,వారు బలహీన వర్గాల పట్ల వివరిస్తున్న తీరకు నిరసన తెలుపుతూ కేంద్రంలో బిజెపిని గద్దెనించేవరకు పోరాడాలని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్ర అధికారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. దేశానికి మొదటి పౌరులు అయిన రాష్ట్రపతి గౌరవప్రదమైనపదవిని కూడా బిజెపి రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకొని రాజకీయ దురుద్దేశం తో కాకుండా, ప్రజల ప్రయోజనం కోసం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్థిక అసమానతలు తొలగి , సామాజిక న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టాలను రూపొందించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మీరు గతంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపినప్పుడు పూర్తిగా యూరియా రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే ఇతర పర్టీ లేజర్ ఇచ్చారా అప్పుడైనా ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఇవ్వాల్సిన పద్ధతి ఉన్నదా లేదా అని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు.వాస్తవాలను ప్రజలకు వెళ్లకుండా రోజుకు ఒక అవతారంతోటి టీవీ ఛానల్ లో పేపర్లలో కానరావడానికి ఎత్తుగడలు తప్ప ప్రభుత్వానికి మేము ఈ సూచన చేస్తా ఉన్నాం ప్రజలకు మేలు జరగాలంటే అనేటటువంటి మాట ఎక్కడైనా మీరు మాట్లాడారా గతంలో ఎప్పుడైనా ప్రతిపక్షాలను మీరు అఖిలపక్షా సమావేశాలకు పిలిచారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి మంత్రివర్గం అనేక విషయాల పైన ఎన్ని సందర్భాల్లో అఖిలపక్ష సమావేశాలకు రమ్మని మిమ్ములను ఆహ్వానించలేద మరి మీరెందుకు మొఖంచాటే చేశారు.రాష్ట్రంలో బీజేపీ, బీఅర్ఎస్ పార్టీలు ద్వంద వైఖరి ఆవలంబిస్తూ అసెంబ్లీలో కాలేశ్వరం విచారణ చేర్చ పెడితే భాగవతం బయట పడుతుందని దొంగే దొంగ అన్నట్టుగా ఈ యొక్క కాలేశ్వరానికి సంబంధించినటువంటి అంశం పైన కోర్టు మెట్లు ఎక్కి ఈ యొక్క చర్యలను నిలపాలని ఎందుకు ప్రయత్నం చేస్తా ఉన్నారు మీకు సంబంధం లేకపోతే ప్రజలకు అన్ని విధాలుగా సహాయం చేయాలని ఉద్దేశం తోటి తెలంగాణ ప్రభుత్వం సమన్యాయం పాటించాలని బీసీల బిల్లు తెస్తే ఒకరేమో మీ కుటుంబంలోనే బీసీలకు 42 శాతం వచ్చిన తర్వాతనే ఎన్నికల జరపాలంటారు ఒకరేమో అడ్డుకుంటారు హరీష్ రావు ని ఇంతకాలం తెలంగాణ ప్రజానీకం మేధావి అనుకున్నది దాంట్లో నేనొకడిని కానీ ఈరోజు మీ కుప్పిగంతులు చూస్తా ఉంటే మీ యొక్క మేధస్సు తగ్గినట్టు ఉన్నది మీరు కేవలం స్వార్థంగా తప్ప ప్రజలకు మేలు చేయాలనే అటువంటి తపనతో ఒక సీనియర్ శాసన సభ్యులుగా మాజీ మంత్రిగా మీరు ప్రయత్నం చేయడం లేదు ఈ కుట్టిలయత్నాలు మానుకోండి ప్రజలకు సహకరించడానికి ప్రభుత్వానికి సహకరించండి అంతేకానీ నిజంగా ప్రజాస్వామ్య విలువలు కచ్చితంగా తెలిసినట్లు ఉంటే ఈ ప్రభుత్వం 18 నెలల్లో ఈ పాలనలో దాదాపుగా 15 దపాలుగా మంత్రివర్గ సమావేశాలు నడిచాయి అభినందించాల్సినా పరిస్థితి పోయి మరి మీ 11 సంవత్సరాలు కాలంలో ఎన్ని మంత్రివర్గ సమావేశాలు నడిపించారు.మరి మీరు 10 ఏళ్లలో ఎక్కడైనా చేశారా? యూరియా పైన మీ దొంగ డ్రామాలు బిజెపి బిఆర్ఎస్ వాదనలు మానుకొని కేంద్రం పైన రైతాంగం పక్షాన తెలంగాణ ప్రజల పక్షాన ఒత్తిడి చేస్తే గర్విస్తామని సందర్భంగా టిఆర్ఎస్ బిజెపి నాయకులు డిమాండ్ చేస్తా ఉన్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమర్ మియా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,వనపర్తి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాగి అక్షయ్ , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, వెంకటేశ్వర్ రెడ్డి, జానంపేట నాగరాజ్, కుమార్ గౌడ్, అంజి రెడ్డి, మన్యం యాదవ్, రాధాకృష్ణ, మహిళ కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ టీచర్ గా అంగన్వాడీ టీచర్స్ ను తీసుకోవాలి

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1:**

హైదరాబాద్ డైరెక్టర్ కమిషనర్ ఆఫీసులో కమిషనర్ సృజన ను టి ఎన్ జి ఓ ఎస్ అంగన్వాడి జిల్లా నాయకులు 33 జిల్లాల లీడర్స్ కలవడం జరిగినది. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ గా అంగన్వాడీ టీచర్స్ ను తీసుకోవాలని కోరడం జరిగినది. అలాగే అదనపు పనులు మాకు చెప్పొద్దని ఆయా పోస్టులను భర్తీ చేయాలని కాళీ టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అలాగే స్మార్ట్ ఫోన్లు 5జి ఇవ్వాలని కోరగా 15 రోజులు ఇస్తామని హామీ ఇచ్చారు ఇప్పుడు కొత్తగా వచ్చిన యూనిఫామ్ బాగాలేవని కూడా వివరించారు.ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, కూరగాయల బిల్లుల గురించి,అదనపు పనుల భారం నుండి మినహాయించడం వల్ల ప్రీ స్కూల్ మేము పర్ఫెక్ట్ గా చెప్తామని హామీ ఇవ్వడం దానికి గాను సానుకూలంగా స్పందించారు. టి ఎన్ జి ఓ ఎస్ అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**జనం పవర్ మాడుగులపల్లి సెప్టెంబర్ 1;**

మాడుగులపల్లి మండలంలోని గజలాపురం గ్రామంలో విద్యుత్ లూజ్ పోల్స్ సమస్య ఉండడంతో వారం రోజుల క్రితం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలపగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ఆదేశించగా సోమవారం గ్రామానికి వచ్చి 30 లూజ్ పోల్స్ వేయడం జరిగింది. సమస్య తెలపగానే ఎమ్మెల్యే స్పందించి వెంటనే సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలగాని సైదులు,ఉగ్గిడి సత్యనారాయణ, సింగం కార్తీక్, మద్దిరాల అనిల్ రెడ్డి, జక్క నాగయ్య, మండల నాయకులు నాగచారి, మాజీ సర్పంచ్ బారి కొండయ్య ,మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు ప్రోత్సాహం

- **బొంతపల్లి పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ**

**జనంపవర్, పటాన్చెరు (గుమ్మడిదల),సెప్టెంబర్ 1:**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 150 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి కావలసిన సదుపాయాలను అందించేందుకు సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తుపాకుల రాజు, ఏ. కృష్ణ, గోపాల్, చక్రపాణి, వెంకట్ రెడ్డి, గణేష్, రమేష్, ఆంజనేయులు, సత్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, రాజు, మహేష్, చంద్రశేఖర్, దాసు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సులాబ్ కాంప్లెక్స్ లు లేక తీవ్ర ఇబ్బందులు

- **అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు**

**జనం పవర్ మాడుగులపల్లి ఆగస్టు 26;**




మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రజా అవసరాలు అందులో అత్యవసరాలు తీర్చే మౌలిక సదుపాయాలైన ప్రజా మరుగుదొడ్లు లేవు.ఇతర గ్రామాల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు.ఇక్కడ ప్రజా మరుగుదొడ్లు,మూత్రశాలలు, లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మహిళల బాధలు వర్ణనాతీతం. పురుషులు ఖాళీ స్థలాలు, చెట్లపొదల చాటున ఒంటికి వెళ్తున్నారు.మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు తప్పడం లేదు. సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు .మండల కేంద్రంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, బ్యాంకు,ప్రభుత్వ కార్యాలయాలలో పాటు వాణిజ్యపరమైన అవసరాల కోసం గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులకు తప్పించి ఎక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు.గ్రామాల నుంచి ఐకెపి బ్యాంకులకు వచ్చే డ్వాక్రా గ్రూప్ మహిళలు గంటల తరబడి పని కోసం వెయిట్ చూడాల్సిన పరిస్థితి. ఆ సమయంలో అత్యవసరాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రానికి వచ్చే ప్రజల కనీస అవసరాలను అధికారులు గుర్తించకపోవడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మండల కేంద్రంలో స్థలాన్ని గుర్తించి, సులబ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ కేసులు నిరసిస్తూ బిజెపి బంద్

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1:**

వనపర్తి పట్టణంలో వివేకానంద చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తుని అనిచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ నిరసనంగా కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేసు నమోదు చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలు, ఆగడాలు, రౌడీయిజంగా వివరిస్తూ పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ కార్యకర్తల ప్రవర్తిస్తూ కాంగ్రెస్ నాయకుల తీరుపై ఒక రకంగా, బిజెపి నాయకుల పట్ల మరో రకంగా ప్రవర్తిస్తూ, చట్టం కాంగ్రెస్ చుట్టంగా వ్యవహరిస్తున్నారు ,బిజెపి నాయకుల, మహిళలను అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి కేసు నమోదు చేసి వేధిస్తున్నారు భారతీయ జనతా పార్టీ నాయకుల పైన అక్రమ అరెస్టులకు అక్రమ కేసులకు నిరసిస్తూ రేపు బిజెపి పట్టణ బందు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యు రెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, వారణాసి కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు బా శెట్టి శ్రీనివాసులు, పద్మ, జిల్లా కార్యదర్శి బాల్నగర్ సూరి ,శివారెడ్డి, రామ్ రెడ్డి, సరోజ కార్యాలయం సెక్రటరీ కుమార్,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు, బోయల రాము,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మైనార్టీ మోర్చా మాజీ అధ్యక్షులు కరీం, పట్టణ ప్రధాన సుగురు రాములు, అరవింద్, రాయన్న సాగర్,పట్టణ ఉపాధ్యక్షులు అంజి, ఉపేందర్, కార్యదర్శి కడమంచి శివ, కోశాధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




**కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతం లోకి**

విశ్వనాయకుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో చివర గుంటు పల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీల సారధ్యంలో కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాలకు పరిమితమైందని పతనానికి కూతవేటు దూరంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని లేపడానికి జాకీలుపెట్టిన లేవలేని పరిస్థితి కల్పించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రజాక్షేత్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక రోజు ఒక కొత్త నాటకంతో మోడీని అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 2023 పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కొత్త నాటకానికి తెర తీసి బీహార్లో పాదయాత్ర చేస్తూ మోడీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని జరిగిన పొరపాటును సరిదిద్దుకొని రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 11 ఏళ్లు ప్రధానమంత్రిగా ఒక్క అవినీతి మరక లేకుండా నిస్వార్థ ప్రజా సేవ చేస్తున్న నరేంద్ర మోడీని అప్రతిష్ట చేయడానికి ప్రయత్నం చేస్తే 140 కోట్ల ప్రజలు నమ్మే పరిస్థితి లేదని 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఉన్న మూడు రాష్ట్రాలు ఊడబీకి పార్టీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మండల అధ్యక్షులు సంద వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, మాజీ ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు,మండల నాయకులు వాకిటి నిలేందర్, లక్ష్మీకాంతరెడ్డి, జైపాల్ రెడ్డి, చిన్నయ్య యాదవ్,గుట్టకాడి అంజి, మేడమోని కుమార్, కార్తీక్, అనిల్,శివ,కరుణాకర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దళిత విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య

- **నీరుగారుతున్న బెస్ట్ అవైలబుల్ పథకం**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1:**

వనపర్తి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో సెలెక్ట్ కాబడిన విద్యార్థులను ప్రైవేటు యాజమాన్యం అదనంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. దళిత విద్యార్థులకు అందరాని విద్యగా బెస్ట్ అవైలబుల్ పథకం మారిందని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజావాణిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలు గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో విద్యార్థులకు ఇవ్వవలసిన పుస్తకాలు, స్కూలు యూనిఫామ్. షూస్ మొదలగునవి ఇవ్వమని బెస్ట్ అవైలబుల్ స్కూల్లో సెలెక్ట్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యులు దళిత విద్యార్థులకు పుస్తకాలు, స్కూలు, యూనిఫామ్, షూస్,హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పెద్దగా కాకుండా చూడాలని ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, రాములు పాల్గొన్నారు.

## పదవి ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డికి ఘన సన్మానం



- **కన్నీటి పర్యంతమైన విద్యార్థులు**

**జనం పవర్ మాడుగులపల్లి సెప్టెంబర్ 1;**

మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు కట్ట లింగారెడ్డి ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు ఘన సన్మానం చేశారు.వివరాలకు వెళితే చెరువుపల్లి గ్రామానికి చెందిన కట్ట లింగారెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో 1996 డిఎస్సీ ద్వారా ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టి 1997 సంవత్సరంలో ఎంపీపీఎస్ మార్టూరులో ప్రథమ నియామకం పొందారు. 1998 నుండి 2009 వరకు ఎంపీపీ ఎస్ అభంగపురంలో పనిచేశారు. 2009 నుండి 2018 వరకు ఎంపీపీ ఎస్ కోయలపహాడ్ లో పనిచేసి 2018 నుండి 2025 వరకు ఎంపీపీ ఎస్ చెరువుపల్లి ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. అనంతరం అడవిదేవులపల్లి మండలం ఎంపీపీ ఎస్ మలక చర్ల స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం పదోన్నతి పొందారు. చెరువుపల్లి ఎంపీపీఎస్ లో పదవి ఉద్యోగ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు ఇలా ప్రతిచోట పనిచేస్తూ పిల్లలను తీర్చిదిద్ది ప్రశంసలు పొందారు. మంచితనం నిక్కచ్చిగా ఉండడం సమయపాలనకు చిరునామా క్రమశిక్షణకు మారుపేరు పిఆర్టియు టీఎస్ మాడుగుల పల్లి మండల శాఖ అభివృద్ధికి తోడ్పాటు అందించారు. తమకు విద్య నేర్పిన గురువు పదవి విరమణ ద్వారా వెళుతుండడంతో విద్యార్థులు కన్నీటి పర్యంతమై వీడ్కోలు పలికారు.

## మృత్యువును జయించిన వీరాభిమాని



- **నిరంజన్ రెడ్డి సమయస్ఫూర్తిని కొనియాడిన కుటుంబ సభ్యులు**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1 :**

చనిపోయాడు అనుకున్న వ్యక్తి లేచి కూచున్న సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. వనపర్తి కి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు.ఉద్యమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి పనిచేశాడు.ఈ క్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి రమేష్ వీరాభిమాని గా మారాడు. నిరంజన్ రెడ్డిపై ఉన్న అభిమానానికి గుర్తుగా తన రెండు ఎదలపై సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫొటో పేరును పచ్చబొట్టుగా పొడిపించుకున్నాడు. హైదరాబాద్ లో ఉండే తైలం రమేష్ వనపర్తి కి వచ్చి ఆదివారం ఉదయం అస్వస్థత కు గురయ్యాడు. ఉలుకు పలుకు లేకుండా పడి ఉండటంతో మరణించాడని భావించారు. ఆదివారం సాయంత్రం అంతిమ సంస్కారాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పడుకొబెట్టి పూలమాలలు వేశారు. దహన సంస్కారాల కోసం డబ్బులు ఇచ్చేశారు. విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి తైలం రమేష్ ను కడచూపు చూసేందుకు ఇంటికి వెళ్ళాడు. పూల మాల వేసేందుకు ముందుకు వంగటంతో బాడీ లో కదలిక ఉన్నట్లు గుర్తించారు. రమేష్ రమేష్ అంటూ గట్టిగా పిలవటంతో మరింతగా కదలాడు. ఆస్పత్రికి తరలించగా రమేష్ బతికి బయటపడ్డారు.నిరంజన్ రెడ్డి సమయస్ఫూర్తి కి కృతజ్ఞతలు తెలియజేశాడు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేసిన యోధుడు సురవరం

- **సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1:**

సి.పి.ఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సోమవారం వారి స్వగ్రామము కంచుపాడు గ్రామములో జరిగింది. ఇట్టి సమావేశములో ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితకాలం ప్రజా సమస్యలపై పోరాటం చేసి ఎన్నో ప్రజా విజయాలు సాధించారని జాతీయ స్థాయిలో ఎదిగి మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల ద్వారా రాజ్య స్థాపన జరగాలని ఆయన కలలు కన్నారని ఈ దేశములో కమ్యూనిస్టు పార్టీల మనుగడ ఉన్నంతవరకు సురవరం సుధాకర్ రెడ్డి చిర స్మరణీయుడుగా ఉంటారని ఆయన అన్నారు.

## యూరియా కోసం ఆత్మహత్య చేసుకోబోయిన రైతు

- **రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత**

**జనం పవర్, వనపర్తి, సెప్టెంబర్ 1:**



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే తెలంగాణలో యూరియా కొరత ఏర్పడిందని,ఇందుకు కేంద్ర ప్రభుత్వం కారణం కాదని ఘనపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3 నెలల నుంచి యూరియా కొరత ఉందని ప్రచారం చేస్తూ, రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. దీంతో రైతుల రోడ్లపైకి రావాల్సి వస్తుందన్నారు. తన జిల్లాకు సరిపడా యూరియా తరలించి మిగతా జిల్లాల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఖచ్చితమైన ప్రణాళికలు లేకపోవడంతో, ప్రైవేట్ డీలర్లు పెద్ద మొత్తంలో యూరియా నిల్వలు చేసి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో అనుభవం లేకపోవడంతోనే రాష్ట్రంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా సరఫరా అందకపోవడంతో మనస్తాపం చెందిన ఘనపురం మండల కేంద్రానికి చెందిన యువ రైతు బిక్కి కేశవులు మనస్థాపం చెంది ఘనపురం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం భవనం పైనుంచి దుంకి ఆత్మహత్య చేసుకుంటున్న దృశ్యం ఘనపురంలో జరిగింది. యూరియా కోసం రైతులు భార్యాబిడ్డలను వదులుకొని ప్రాణాలకు తెగించి పోరాడాల్సి వస్తున్నా రైతుల ఇబ్బంది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు కళ్ళకు కనిపించడం లేదు. తన సొంత నియోజకవర్గంలోని యూరియా కోసం రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను అందించాలని గణనాధుని వేడు కుంటున్నాను అని హెచ్చరిక చేశారు. తెలంగాణ అంతట యూరియా ఉందని మేకపోతు గాంబీర్యం ప్రగల్బాలు పలుకుతున్నారు అని ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య అన్నారు.

## సీపీస్ రద్దు కోసం పిఆర్టియు నాయకుల ధర్నా

**జనంపవర్,పటాన్చెరు, సెప్టెంబర్ 1:**




వివిధ సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిన్నారం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శాశ్వత భద్రత, వేతన సవరణలు, పదోన్నతులు, బదిలీలు వంటి అంశాలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గౌరవించాలి. విద్యా రంగాన్ని బలపరిచే విధానాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ధర్నాలో నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్న మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు తమ హక్కుల సాధన కోసం కట్టుబడి ఉన్నామని ప్రకటించారు.

## చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

- **మండిపడ్డ మాజీ ఎం ల్ ఏ చిరుమర్తి లింగయ్య**

**జనం పవర్ నకిరేకల్ సెప్టెంబర్ 1**

అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ

నల్గొండ జిల్లా నకరేకల్ పట్టణ కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పై వేసిన కమిషన్ ను ఎత్తివేయాలంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన కామెంట్స్... కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో అబద్ధపు కల్పన మాయ మాటలు చెప్పి దుర్మార్గమైన ఆలోచనలతోటి అధికారంలోకి వచ్చిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూడా వాళ్ళు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజల వైపు చూడకుండా తిరుగుతున్నారు... రేవంత్ రెడ్డి చేతకాని దద్దమ్మ కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిండన్నారు పార్లమెంటు ఎన్నిక వచ్చిందంటే కాళేశ్వరం ప్రాజెక్టు అంటాడు స్థానిక ఎలక్షన్స్ వచ్చిందంటే కాళేశ్వరం ప్రాజెక్టు అంటాడు కానీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కొన్ని మీడియా చానల్స్,ఆంధ్ర మీడియా చానల్స్ లను అడ్డుపెట్టుకొని చంద్రబాబు కు తొత్తుగా రేవంత్ రెడ్డి పనిచేస్తుండు. నీకు దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ పై చర్చ జరపలన్నారు. నాగార్జున సాగర్ నీళ్లు ఆంధ్రకు పోతుంటే తెలంగాణా ప్రజలకు నీళ్లు ఇవ్వడం సోయి లేదు గాని బీ ఆర్ యస్ నాయకుల మీద మాట్లాడుతుండు బిజెపి ప్రభుత్వం కాళ్ళు పట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు పై కేసులు వెయిస్తూ కేసీఆర్ ను అనగతొక్కలని చూడడం తప్ప చేసిందేమిలేదన్నారు

## ఆరులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- **నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**జనంపవర్,చింతపల్లి , సెప్టెంబర్ 1:**



చింతపల్లి మండలంలోని అరులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచుల కాలం ముగిసిన తర్వాత ఎన్నికలు లేకపోవడం మూలంగా గ్రామాలలో అనేక సమస్యలు పెరిగాయని ముఖ్యంగా ఈ కాలంలో కురిసిన వర్షాలకు చాలా గ్రామాలలో రోడ్లు కొట్టుకుపోయి గుంతల మయం అయ్యాయని వాటిని వెంటనే పూడ్చి రోడ్లను బాగు చేయాలని కోరారు. గత ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు ఇవ్వకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హరత కలిగిన వారందరికీ వివిధ రకాల పెన్షన్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చారు అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఏ ఒక్కరికి పెన్షన్ మంజూరు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేసి పడవుగా వేలాది ఎకరాలు వెంటనే పేద రైతులకు అట్టి భూములను కౌలుకిచ్చి సేద్యములోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊడిగుంట్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలేయాదయ్య, ఎండి సర్దార్, జెల్ల నరసింహ, కడారి కృష్ణయ్య, బచ్చనగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం తాసిల్దార్ గారికి మండలంలోని సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

# చారిత్రాత్మక నిర్ణయంతో బీసీ శ్రేణుల్లో ఆనందం



**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 1:** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ నగర కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచాల రాజేందర్‌రావు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి సంబరాల్లో పాల్గొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వెలిచాల రాజేందర్ రావు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ దేశం యావత్తూ ఆశ్చర్యపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చట్టాన్ని సవరించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిన్న శాసనసభలో బిల్లును ఆమోదించడం పట్ల జిల్లా, నగర కాంగ్రెస్ బీసీ సెల్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తే ఆమోదించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దానిని పెండింగ్‌లో పెట్టిందన్నారు. 2018, 285 ప్రకారం, 2018, 29 చట్టం ప్రకారంరిజర్వేషన్ బిల్లును ఆమోదించి ఘనత సృష్టించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మూడ్ ఆఫ్ హౌజ్ పరిగణలోకి తీసుకొని బిల్లును ఆమోదించాలని కాంగ్రెస్ మంత్రివర్గ సభ్యులు నేడు గవర్నర్ ను కోరడం జరిగింద‌న్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రివర్గ సభ్యులకు ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, మాచర్ల ప్ర సాద్, మడుపు మోహన్, అహమ్మద్ అలీ, మూల రవీందర్ రెడ్డి, మహమ్మద్ ఆరిఫ్, వెన్న రాజా మల్లయ్య, లింగంపల్లి బాబు, వంగల విద్యాసాగర్, నెల్లి నరేష్, నూనె గోపాల్ రెడ్డి, తోట అంజయ్య, కుంబాల రాజకుమార్, శ్రీరాముల రమేష్, కుర్ర పోచయ్య, జక్కని ఉమాపతి, నెల్లి నరేష్, పడిశెట్టి భూమయ్య,మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్,కంకణాల అనిల్ కుమార్ గుప్తా, దిండుగాల మధు, మూల కృష్ణారెడ్డి, కట్ల సతీష్, స్వప్నశ్రీ,జాఫర్, సుంకరిగణపతి, ఎంఏ కరీం, బోనాల మురళి, వీర దేవేందర్, పంజాల స్వామి గౌడ్, పెద్దెల్లి ఆంజనేయులు, బొంగోని గోపాల్ గౌడ్, వాసాల రవీందర్, అందే శంకర్, గడ్డం శ్రీరాములు, పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద అన్నదానం



**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 1:** విగ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా కరీంనగర్ పట్టణం సుభాష్‌నగర్‌లోని గణపతి మండపంవద్ద అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్, గణపతి మంటప నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు వాయిదా

**జనం పవర్, జమ్మికుంట, సెప్టెంబర్ 1:** సెప్టెంబర్ 2 నుండి 4 వరకు జరగవలసిన మండలస్థాయి ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు ఖోఖో,కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను భారీ వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నామని,క్రీడలు నిర్వహించే తేదీలు తెలియజేస్తామని ఎంఇఓ వేముగంటి హేమలత ప్రకటనలో తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**జనం పవర్, ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 1:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామం వద్ద స్టేషన్ హౌస్ ఆఫీసర్ షబ్బీర్ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టను పట్టుకున్నారు. సోమవారం పెట్రోలింగ్ చేస్తూ తిమ్మాపూర్ చౌరస్తా వద్దకు చేరుకునేసరికి అక్కడ పోలీస్ వాహనానికి ఎదురుగా ఒక ఇసుక లోడ్ చేసుకొని వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను ఇసుక తరలించడానికి అనుమతి పత్రములు చూపమని అడగగా అతను ఎలాంటి అనుమతి పత్రాలు చూపించనందున అదుపులోకి తీసుకున్నారు. పంచనామా నిర్వహించి అట్టి ట్రాక్టర్ డ్రైవర్ ని ఇసుక ట్రాక్టర్ తో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై కె.రాహుల్ రెడ్డి కేసునమోదు చేసి అట్టి ట్రాక్టర్ డ్రైవర్‌ని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించినారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**జనం పవర్,పెద్దపల్లి సెప్టెంబర్ 1:** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరిఖని శాద్‌నగర్‌కు చెందిన ఎం.శేషగిరి రావు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరగా,పీడీ హౌసింగ్‌కు రాసి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జవహర్‌నగర్‌కు చెందిన షహీదా బేగం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం కల్పించాలని దరఖాస్తు చేయగా,వారధి సోసైటీకి రాసి అర్హత మేరకు అవకాశం కల్పించాలని సూచించారు.అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ విద్యుత్ బిల్లులో తన పేరును సరిచేయాలని చేసిన అభ్యర్థనపై ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ.కి రాసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ తన కుమార్తెకు నంది మేడారంలోని బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న సీటు కేటాయించాలంటూ చేసిన అభ్యర్థనపై ఎస్సీ శాఖ అధికారికి రాసి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**జనం పవర్, చింతపల్లి, సెప్టెంబర్ 1:** చింతపల్లి మండలంలోని అరులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలనిసీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి అయిలయ్య డిమాండ్ చేశారు. సోమవారం రోజున స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ల కాలం ముగిసిన తర్వాత గ్రామాల్లో అనేక సమస్యలు పెరిగాయని ముఖ్యంగా ఈ కాలంలో కురిసిన వర్షాలకు చాలా గ్రామాల్లో రోడ్లు కొట్టుకుపోయి గుంతల గుంతల మయం అయ్యాయని వాటిని వెంటనే పూడ్చి రోడ్లన్నీ బాగు చేయాలని కోరారు. గత ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు ఇవ్వకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరత కలిగిన వారందరికీ వివిధ రకాల పెన్షన్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా కొత్తవారికి ఏ ఒక్కరికి పెన్షన్ మంజూరు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊడిగుంట్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఎండి సర్దార్, కడారి కృష్ణయ్య, బచ్చనగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీళ్లతో అమరవీరుల స్తూపానికి అభిషేకం

**జనంపవర్, హుజూరాబాద్, సెప్టెంబర్ 1:** బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి కాళేశ్వరం నీళ్లతో బీఆర్ఎస్ నాయకులు సోమవారం అభిషేకం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం యూరియా కోసం క్యూలో నిలుచున్న రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాళేశ్వరం నీళ్లతో రాష్ట్రం సస్యశ్యామల మైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు ఇవ్వకుండా రైతాంగాన్ని వంచిస్తోందని అన్నారు. యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.రైతన్నకు సరిపడా యూరియా అందించలేని ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని అన్నారు. యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బండ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, సీనియర్ నాయకులు.వర్ధినేని రవీం దర్రావు, వార్త మల్లా రెడ్డి, తాళ్ల పెల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ఇమ్రాన్, ఐలయ్య, లావణ్య, శ్రీధర్, యాదగిరి, తిరుపతి, నరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగర గోవులకు ఆరోగ్య రక్షణ లేదా.?

### నిర్లక్ష్యంగా వహిస్తున్న మున్సిపల్, వెటర్నరీ అధికారులు



**జనం పవర్, గోదావరిఖని,సెప్టెం బర్ 1:** రామగుండం నగరపాలక పరిధిలో గోవులకు ఎలాంటి రక్షణ లేకుండా నిర్వీర్యమైన పరిస్థి తులతో ప్రజలు చలించి పోతున్నారు. నగరంలో రోడ్లపై సరైన ఆరోగ్య రక్షణ లేకుండా గోవులు తీవ్ర రోగాల బారిన పడి ఇప్పటికే పదుల సంఖ్యలో గోవులు మృతి చెందా యని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. నగరంలో రోడ్లపై అన్యాక్రాంతంగా గోవులు విగతాజీవులై తీవ్ర అనారోగ్య పాలై ఉంటున్నాయని వెటర్నటి అధికారులు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ అధి కారులు కూడా గోవుల ఆరోగ్యం రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత బంజరు దొడ్డికి తరలించాలని గోసంరక్షక కమిటీ వారు కూడా స్పందించాలని గోవులను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి పట్టివేత



**జనం పవర్, కమాన్‌పూర్ సెప్టెంబర్ 1:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని ఓపెన్ ప్లాట్స్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా రాంనగర్ గ్రామానికి చెందిన కొండ యశ్వంత్ (20) విద్యార్థి, మాదాసు ఆకాష్ (21) కూలి అని గుర్తించారు.ఇద్దరు చిన్ననాటి స్నేహితులుగా గంజాయి సేవనానికి బానిసై,సులభంగా డబ్బులు సంపాదించేందుకు వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. రెండు నెలల క్రితం బస్‌లో ఒడిశా వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి 2 కేజీల గంజాయి తెచ్చి స్థానికంగా విక్రయిస్తున్నామని తెలిపారు. సోమ వారం గుండారం శివారులో గంజాయి విక్రయానికి సిద్ధమవుతుండగా పట్టుబడిన వీరి వద్ద నుంచి 1.520 కిలో ల గంజాయి,ఒక మొబైల్ ఫోన్, సిమ్‌కార్డు స్వాధీనం చేసుకున్నారు. ఇంతకుముందు యశ్వంత్‌పై గంజాయి కేసు నమోదై జైలు శిక్ష అనుభవించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

### ఏసీపీ రమేష్

**జనం పవర్,గోదావరిఖని సెప్టెంబర్ 1:** గోదావరిఖని పట్టణంలోని వినాయక మండపాలను ఏసీపీ ఎం.రమేష్ బైక్‌పై తిరుగుతూ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,సబ్‌ఇన్‌స్పెక్టర్లు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.మండప నిర్వా హకులతో మాట్లాడిన ఏసీపీ, వినాయక చవితి,నవరాత్రులు అనంతరం జంగబోయే శోభాయాత్రలు,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించు కోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ,ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించి,పోలీసు అధికారులకు సహకరించాల్సిందిగా మండప నిర్వాహకులను కోరారు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడడమే తన పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని ఏసీపీ రమేష్ స్పష్టం చేశారు.

## సివిల్ కేసుల్లో జోక్యం చేసుకోం



**జనం పవర్,కమాన్‌పూర్ సెప్టెంబర్ 1:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన గుమ్మడి హైమావతి తమ కుటుంబ ఆస్తి వివాదాలు సివిల్ కోర్టుల్లో విచారణలో ఉన్నప్పటికీ కమాన్‌పూర్ ఎస్‌ఐ కొట్టి ప్రసాద్ ప్రత్యర్థుల పక్షపాతిగా వ్యవహ రిస్తూ రిజిస్ట్రేషన్ చేయమని ఒత్తిడి చేయడంతో పాటు తరచూ ఇంటి వద్ద పోలీసు వాహనం తిప్పించి భయభ్రాం తులకు గురి చేస్తున్నాడని,తప్పుడు కేసులు పెట్టి మానసికంగా వేధిస్తూ పరువునష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆమె ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే ఉన్నతాధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ ప్రతీకార ధోరణితో ప్రవర్తిస్తున్న ఎస్‌ఐ తన ప్రాణాలకు ముప్పుగా మారాడని తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ డి.వేణు,పెద్దపల్లి డిసిపికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక కమాన్‌పూర్ ఎస్‌ఐ కొట్టి ప్రసాద్ వివరణలో, ఫిర్యాదుదారుడు గుమ్మడి శ్రీనివాస్ 2025 మే 8న పోలీస్ స్టేషన్‌కి వచ్చి,తాను గుమ్మడి హైమావతి, శ్రీనివాస్,భువనచంద్ర,గోవర్ధన్‌లతో కలిసి 2021 మే 19న సర్వే నంబర్ 99/ఎలోని 8 గుంటల భూమి 21 లక్షలకు కొను గోలు చేశానని,10 లక్షలు అడ్వాన్స్‌గా, మిగతా మొత్తం తరువాత రెండు దఫాలుగా చెల్లించినప్పటికీ రిజిస్ట్రేషన్ చేయక కాలయాపన చేశారని ఫిర్యాదు చేశాడని తెలిపారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారణ చేయగా, ఆ భూమి 2014లోనే మరొకరికి అమ్మబడినట్లు తేలడంతో మోసపోయానని కంప్లైంట్ ఇవ్వడంతో నలుగురిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.కేసులో నోటీసు ఇవ్వగా తీసుకోకుండా పోలీసులను ఇబ్బందులకు గురి చేశారని,6 ఎకరాలు 32 గుంటలకు సంబంధించిన ఎలాంటి పిటిషన్ తమ వద్ద లేదని,అలాగే సంతకాలు చేయమని లేదా రిజిస్ట్రేషన్ చేయమని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని స్పష్టం చేశారు. అంతే కాకుండా సివిల్ సంబంధిత కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోరని తెలిపారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**చందుర్తి, సెప్టెంబర్ 1:** విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయరావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో వక్తలు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన చెన్నమనేని ఆంజనేయరావు అసిఫ్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు.

# 14వ డివిజన్‌లో పడకేసిన పారిశుధ్యం

**జనం పవర్, వరంగల్, సెప్టెంబర్ 1:** గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్‌లో పారిశుధ్యం పడకేసింది. డివిజన్‌లోని బాలాజీ నగర్‌లో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ కాలనీలో గల్లిగల్లికి పిచ్చి చెట్లు పెరిగాయి. చెట్లతో రోడ్లపై వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సీసీ రోడ్లు అధ్వానంగా మారాయి. డ్రైనేజీలను కొన్ని నెలలుగా శుభ్రం చేయక పోవడంతో దోమలు, ఇతర కీటకాలు విజృంభిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. డివిజన్‌లోని బాలాజీ నగర్‌తో పాటు పాత ఏనుమాముల, సుందరయ్య నగర్, ఎస్సార్ నగర్, ఎన్టీఆర్ నగర్, కారల్ మార్క్స్ నగర్ ఏనుమాముల కాలనీలల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఆయా కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డివిజన్‌లో అనేక





సమస్యలు రాజ్యమేలుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా డివిజనపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఆయా కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 14 డివిజన్‌లోని ప్రతి కాలనీని పరిశీలించి పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

## వినాయక మండపాన్ని సందర్శించిన టూ టౌన్ సీఐ



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:**సిద్దిపేట పట్టణంలో మార్కెట్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టూ టౌన్ సీఐ ఉపేందర్, ఎస్సై ముత్యం సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణనాథుని శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

**జనం పవర్, వరంగల్, సెప్టెంబర్ 1:** వరంగల్ గ్రేటర్ పరిధిలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు ఎస్సార్ నగర్ గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. అంగన్‌వాడీ భవనం కిరాయి గదిలో నడుస్తుందని, అంగన్‌వాడీ భవనాన్ని శాశ్వతంగా నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా ప్రభుత్వ స్థలంలో బోర్డులను శాశ్వతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమాణదారులు తొలగించకుండా చూడాలని కలెక్టర్‌తో పాటు వరంగల్ కమిషనర్‌లకు వినతిపత్రం అందజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఆసుపత్రి డాక్టర్లు సూచించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అంజలి దంపతుల రెండో కుమార్తె శ్రీజకు ఆగస్టు ఒకటిన కట్లపాము కాటేసింది. ఆమెను సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స చేశారు. పాప పది రోజులపాటు కోమలోనే ఉంది ఈ కేసుని ఛాలెంజింగ్ గా తీసుకున్న వైద్యులు వైద్య బృందం సూపర్డెంట్ సంగీత సురేష్ బాబు సీనియర్ డాక్టర్ చందర్ రవి తదితర డాక్టర్ల బృందామంతా దాదాపు 30 రోజులపాటు చికిత్స అందించి పాపను మళ్లీ నార్మల్ గా చేశామని డాక్టర్లు తెలిపారు. సోమవారం శ్రీ జాను డిశ్చార్జ్ చేశామన్నారు. పాప కుటుంబ సభ్యులు కూడా డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** సిద్దిపేట పట్టణ బీజేఆర్ చౌరస్తా బ్లాక్ ఆఫీస్ దగ్గర ఆదివారం రాత్రి బైక్ తో సహా వాటర్ ఫౌంటేషన్‌లో పడి వ్యక్తి మృతి చెందాడు. నంగునూర్ మండలంలోని వెల్గటూర్‌కు చెందిన ఆకుల శశిధర్ (21) బిజేఆర్ చౌరస్తా వాటర్ ఫౌంటెన్‌లో తన మోటార్ సైకిల్ తో పడి మృతా చెందాడు. సోమవారం ఏఎస్సై ముత్యం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్కతుర్తి మార్కెట్ కమిటీలో భీమదేవరపల్లి మండలానికి చోటు

**జనం పవర్, భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1:** ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన బొక్కల స్రవంతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు స్రవంతిని ఉపాధ్యక్షురాలిగా నియమించారు. గతంలో బొక్కల స్రవంతి ముస్తఫాపూర్ ఎంపీటీసీగా పనిచేశారు. డైరెక్టర్లుగా ముల్కనూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ గణవేనా కొమురయ్య, హకీంపాషా, కొత్తకొండకు చెందిన శ్రీరామోజు మొండయ్య, ఎర్రబెల్లికి చెందిన మాలోత్ జగన్‌ను నియమించారు. త్వరలోనే వీరి ప్రమాణ స్వీకారం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

## వినాయక మండపం వద్ద అన్నదానం

**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** నంగునూర్ మండలంలోని పాలమాకులలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక మండపం వద్దఅన్నదానం నిర్వహించారు. ముదిరాజ్ యువజన సంఘం విగ్నేశ్వర ఐదు రోజులు పూజలు పురస్కరించుకొని గ్రామ ప్రజలకి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 1:** ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

# గుంతల రోడ్డుతో విద్యార్థులకు ఇబ్బందులు

**జనం పవర్, పటాన్ చెరు (గడ్డపోతారం), సెప్టెంబర్ 1:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రాకపోకల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామం నుంచి పాఠశాలకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోవడంతోపాటు బురదమయమైంది.

గ్రామం నుంచి పాఠశాల వరకు సుమారు కిలోమీటరు దూరం ఉంటుంది. ఈ రోడ్డు ద్వారానే విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు వస్తారు. అయితే రోడ్డు పరిస్థితులు దయనీయంగా ఉండటంతో చిన్నారులు తరచూ జారి పడిపో తున్నారు. కొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లే ప్రయత్నంలోనే బురదలో జారిపడి గాయాలపాలవుతున్నారు. మరికొందరు పరిస్థితులు అనుకూలించక పోవడంతో పూర్తిగా ఇంట్లోనే ఉండిపోతున్నారు. ఈ కారణంగా విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వర్షాకాలం రాగానే ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని, గతంలో అనేకసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కానందున బాధితులు అసహనానికి గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు ప్రతి రోజూ ఎదుర్కొంటున్న ఈ కష్టాలు చూసి గ్రామస్థులు



తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకుని నూతన రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## అన్నారంలో అభివృద్ధి పనులు చేపట్టాలి



**జనం పవర్, పటాన్చెరు (అన్నారం), సెప్టెంబర్ 1:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం సమర్పించారు. అన్నారం నుంచి జంగంపేట వరకు రహదారి నిర్మాణం చేపట్టడం, అలాగే గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను సియస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేయాలని కోరుతూ హానార్ పరిశ్రమ ప్రతినిధి బివిరెడ్డికి ఈ వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ పరిశ్రమలు గ్రామ పరిధిలో ఉన్నందున సామాజిక బాధ్యతలో భాగంగా సియస్ఆర్ నిధులను వినియోగించి రహదారి, పారిశుద్ధ్య, విద్య, ఆరోగ్య వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. రహదారి నిర్మాణం పూర్తి అయితే గ్రామ ప్రజల రాకపోకలు సులభతరం అవడంతో పాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ప్రతాప్ రెడ్డి, విరా రెడ్డి, మురళి, జయశంకర్ గౌడ్, నర్సింహా రెడ్డి, సాయి చందర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



**చందుర్తి, సెప్టెబర్ 1:**చందుర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఉద్యోగులు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో పాత పెన్షన్ సాధన కోసం భోజన విరామ సమయంలో చందుర్తి మండలానికి సంబందించిన అన్నీ ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలాగే చందుర్తి మండలంలోని నర్సింగాపూర్, సనుగుల గ్రామాల ప్రభుత్వ పాఠశాలలతో పాటు, పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలల్లో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మహిళల రక్షన కోసమే షీ టీంలు



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** మహిళ రక్షణ కోసమే షీ టీంలు పని చేస్తున్నాయని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేస్తున్నారన్నారు. మహిళలు బాలికల రక్షణ గురించి రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేశారన్నారు. మహిళల, బాలబాలికల, ద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందిస్తున్నామన్నారు. ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి వెళ్తామన్నారు., గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పని తీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. షీటీమ్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉద్యోగుల కమిటీ ఎన్నిక

**బాన్సువాడ, సెప్టెంబర్ 1:** కామారెడ్డి జిల్లాలోని బంజారా ఉద్యోగులు అందరు కలిసి బంజారా సేవా సంఘం ఉద్యోగుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో నాయకులు సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోతిరాం నాయక్,ప్రధాన కార్యదర్శిగా శ్రీ శాంబ్యా నాయక్, జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన మోతీరామ్ నాయక్ మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భవిష్యత్తులో బంజా రాలకు రావలసిన రిజర్వేషన్లకు గాని ఇతర సమస్యల పట్ల గాని ముందుండి పోరాడుతానని అన్నారు,బంజారా సోదరులందరూ ఐక్యమృతంతో కలిసి మెలిసి ఉండి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఎప్పుడు ఏ పిలుపునిచ్చిన ఎక్కడికి రావాలని పిలిచిన ఏకధాటిగా పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. అందరు ఏకంగా ఉండి సమస్యల పట్ల పోరాడినప్పుడే తమకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే బంజారా లు చాలా వెనుకబడి ఉన్నామని మంత్రివర్గంలో కూడా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధా కరమన్నారు.ఇప్పటికైనా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్టీలకు మంత్రి పదవిని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ మోహన్ నాయక్, మరియు జిల్లాలోని బంజారా ఉద్యోగాలు పాల్గొన్నారు.

# బాసర అమ్మవారి క్షేత్రంలో అక్రమాలకు పుల్ స్టాప్

○ అవినీతితో ఆలయ ప్రతిష్టకు భంగం..? ○ ఐఏఎస్‌ల నియామకంతో అడ్డుకట్ట



**జనంపవర్, భైంసా, సెప్టెంబర్ 1:** దక్షిణ భారతదేశంలోనే ఏకైక శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువుదీరిన బాసర ఆలయంలో పెరిగిపోయిన ఆశ్రిత పక్షపాతం ఒకవైపు, మితి మీరిన రాజకీయ జోక్యం మరోవైపు వెలసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. ఆలయానికి నియామకమయ్యే ఈవోలు కాస్త కఠినంగా ఉంటే చాలు రాజకీయాలు మొదలవుతాయి. దీర్ఘకాలంగా ఇక్కడే తిష్ఠ వేసిన కొందరు అన్నీ తామై చక్రం తిప్పే పరిస్థితులు బాసర ఆలయంలో నెలకొన్నాయి. ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా స్థాని కంగా ఓ జ్యోతిష్యుడు ఆలయ పూజారి పైనే ప్రత్యక్ష దాడులకు దిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీని వెనుక ఆ ప్రాం తానికి చెందిన ముసుగు నేత ఒకరు ఉన్నారని కోడై కూసినా అడ్డుకున్న వారే లేరు. ఆ నేత ఏ రాజకీయ పార్టీ నేతల నైనా అలా బురిడీ కొట్టించి, ముఖ్య నేతలను మచ్చిగా చేసుకుంటున్నారన్న పేరుంది. దీంతో పాలక మండలి కన్నా ఎక్కువగా ఆలయ పరి పాలనలో ఆ నాయకుడి జోక్యం ఎక్కువగా ఉండేదన్న ఆరోపణలు గతంలో ఉన్నాయి.



### అవినీతితో ఆలయానికి అప్రతిష్ట..

బాసర అమ్మవారి క్షేత్రంలో ఇటీవల కాలంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బాసర అమ్మవారి క్షేత్రం అంటేనే చిన్నారులకు అక్షరాభ్యాసలు అని పేరుంది. స్థానికంగానే కాకుండా తెలుగు, చుట్టుపక్క రాష్ట్రాల నుండి విదేశాల నుంచి కూడా బాసరకు వచ్చి తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయిస్తారు. అలాంటి పవిత్రమైన అమ్మవారి క్షేత్రం అక్షరాభ్యాసం మసకబారెల స్థానికంగా కొందరు ధనార్జనే లక్ష్యంగా కొత్త విధానానికి తెర లేపారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. బాసర ఆలయ పూజారులు ఈ వివారంపై ఫిర్యాదులు చేస్తున్న వారి వేదన అరణ్యరోదనగా మారిపోయింది. మరోవైపు అమ్మవారి పూజ కార్యక్రమానికి సంబంధించి ప్రోటోకాల్ పాటించకపోవడం, ప్రతిరోజు చేపట్టవలసిన ధూప, దీప నైవేద్యాలు, పూల అలంకరణ, చీరల అలంకరణ, విషయంలో అనేక ఫిర్యాదులు వెల్లువెత్యాయి. అమరవైపు లడ్డు ప్రసాదం క్వాలిటీ, క్వాంటిటీ విషయంలోనూ ఆరోపణలు వచ్చాయి. అలాగే ఆలయ సిబ్బందికి సంబంధించిన విధులు అప్పగించే విషయంలోనూ గతంలో ఇష్టరాజ్యంగా ఉండేదని ఆరోపణలు ఉన్నాయి. కఠినంగా వ్యవహరించి ఈవో లను ఆలయం నుంచి రాజకీయ ఒత్తిళ్లతో బదిలీ చేయించడం ఇక్కడ ఒక తంతుగా మారిపోయింది అన్న విమర్శలు ఉన్నాయి. దీంతో అమ్మవారి ఆలయం ప్రశస్త్యం మసకభరుతున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఐఏఎస్ నియామకంతో శుభ పరిణామం

గతంలో ఎప్పుడు లేని విధంగా బాసర అమ్మవారి క్షేత్రం బాగోగులు చూడడంతో పాటు... ఆలయ పరిపాలన గాడిన పెట్టెందుకు ప్రభుత్వం చర్యలకు దిగింది. ఆలయ ఈవో పోస్టు ఖాళీగా ఉన్న నేపథ్యంలో.. ఇతర ఆలయ ఈవోలకు ఇన్చార్జి ఇవ్వకుండా ఏకంగా ఐఏఎస్ అధికారిని బాసర ఆలయ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భైంసా సబ్ కలెక్టర్గా ఉన్న అజ్మీరా సంకేత్ కుమార్ ను బాసర ఆలయ ప్రత్యేక అధికారిగా నిర్మల్ జిల్లా కలెక్టర్ నియమించారు. దీంతో కొన్నేళ్లుగా పాతుకుపోయిన ఏకపక్ష విధానాలకు ఫుల్ స్టాప్ పెడుతుందానీ భావిస్తున్నారు. ఐఏఎస్ అధికారి నియమకం వల్ల భక్తులకు సమస్యలు దూరం కావడంతోపాటు, ఆలయ ప్రతిష్ట కోసం కంకణబద్దలై పనిచేస్తున్న ఆలయ పూజారులు, ఉద్యోగులకు ఇదొక మంచి పరిణామం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి....

## సాంస్కృతిక పోటీలో శెట్టిపల్లి లహరి ప్రతిభ

### – రవీంద్రభారతిలో ఘన సన్మానం




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన నృత్య కళాకారిణి సుశీల విజయ్ కుమార్ నాట్యాలయ డాన్స్ స్కూల్ చిన్నారి శెట్టిపల్లి లహరి అద్భుత ప్రతిభ కనబరిచింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లహరిని ఘనంగా సత్కరించారు. జాతీయ జనపద కళ పుట్టిన రోజును పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర కళా భారతిలో బాషా సాంస్కృతిక శాఖ యువ కళావాహిని సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద సంఘ ఆధ్వర్యంలో చిన్నారిని పొగడ్తలతో ముంచెత్తారు. గౌరవ అధ్యక్షులు కెవి రమణా చారి, రాష్ట్ర అధ్యక్షులు మామిడాల హరికృష్ణ, ముఖ్య సలహాదారు సారపల్లి కోండలరావు, రాష్ట్ర అధ్యక్షులు వంగా శీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు లింగయ్య, కార్యదర్శి పమ్మి రవి, లక్ష్మినారాయణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, ప్రధాన కార్యదర్శి కవితలు డాన్స్ స్కూల్ చిన్నారి శెట్టిపల్లి లహిరిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారుల అధ్యక్షులు గద్దర్ బాషా, ప్రధాన కార్యదర్శి డాన్స్ మాస్టర్ జానకిరామ్, ప్రచార కార్యదర్శి కనకం కోమ రయ్యలు పాల్గొని డాన్స్ స్కూల్ చిన్నారి లహిరిని అభి నందించారు. 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులకు సూచనలు



**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 1:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సమస్త పంచాయతి కార్యదర్శులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమీక్షా సమావేశ సూచనలు. త్వరలో జరగబోయే జడ్పిటిసి ఎంపిటిసి గ్రామపంచాయతీ ఎలక్షన్స్ పట్ల శ్రద్ధగా ఉండాలి. పోలింగ్ స్టేషన్లు, ఓటర్ లిస్టు డౌన్లోడ్ చేసి ఉంచాలి.శానిటేషన్ లో భాగంగా స్ప్రేయర్ తో బయో లార్వా స్ప్రే చేయించాలి.విధిగా క్లోరినేషన్ చేయాలి.వాటర్ ట్యాంకులు క్లీన్ చేస్తూ అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న ఒక వీడియో పంపాలి.డి ఎస్ ఆర్, అటెండెన్స్ సకాలంలో పూర్తి చేయాలి.పై రిపోర్టులు తప్పులు లేకుండా చూసుకోవాలి.ఆర్ టీ ఐ దరఖాస్తులకు వెంటనే రిప్లై సమర్పించి పెండింగ్ లేకుండా చూసుకోవాలి.ఇందిరమ్మ ఆవాస్ యోజన యాప్ నందు ఫోటో కాప్చర్ తొందరగా జరగాలి.అన్ని గ్రామ పంచాయతీలలో రికార్డులు అప్డేట్ చేయాలి.గ్రామ ప్రజలతో సవ్యంగా వ్యవహరించాలి.పెన్షన్లు 3 రిజిష్టర్లు మెయింటెన్ చేయాలి.అన్ని గ్రామ పంచాయతీల ఆడిట్ చేయించి, పేరాల వారీగా రిమార్క్ వ్రాసి డ్రాప్ చేయించుకోవాలి.ఇట్టి సమావేశం నందు ఎంపిడిఓ జి సత్యనారాయణ,ఎంపీఓ శ్రీపతి బాపు రావు,ఎ.ఇ హౌసింగ్ కాంక్ష, జైపూరు మండలంలోని సమస్త పంచాయతి కార్యదర్శులు హాజరైనారు.

## ఇందారం గ్రామంలో హెల్త్ క్యాంపు



**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 1:** మంచి ర్యాల జిల్లా జైపూర్ మండలం చెన్నూర్ నియోజకవర్గంలోని ఇందారం గ్రామంలో సింగరేణి ఎస్టిపిపి యాజమాన్యం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు విజయవంతంగా నిర్వహించారు. గత కొన్ని రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ జైపూర్ ఎస్టిపిపి ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణను కోరారు. ఎంపీ స్పందించి, ఎస్టిపిపి ఈడీకి లేఖ రాసి ప్రభా విత గ్రామాల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో సోమవారం ఇందారంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్, జైపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్ల శశింద ర్ యాదవ్, గడ్డం శివ సాయి గౌడ్, గడ్డం రాకేష్, సయ్యద్ అన్వర్, మ హమ్మద్ జహీర్, సద్దాం, వసీం, పెద్ద ఎత్తున యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**జనం పవర్, జన్నారం, సెప్టెంబర్ 1:** జన్నారం మండలంలోని పద్మశాలి పట్టణ సంఘం, ఆధ్వర్యంలో గణేష్ మండలి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి ముందు గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, మాట్లాడుతూ... మొదటి పూజ అందుకునే విగ్నేశ్వరుణ్ణి భక్తి తో పూజిస్తే, అన్ని శుభలు జరుగుతాయాని అన్నారు. మండల ప్రజలందరూ ఆరో గ్యంగా, సంతోషంగా ఉండాలని గణేశున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరి శ్రీనివాస్, కోశాధికారి దోమల భాస్కర్, గణేష్ మండలి అధ్యక్షు లు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నడిమెట్ల నరేందర్, పద్మశాలి పట్టణ సంఘం సభ్యులు, గణేష్ మండలి సభ్యులు, మండల ప్రజలు, పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య పాఠశాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు రంజిత్ గౌడ్**

**జనం పవర్ న్యూస్ మందమర్రి సెప్టెంబర్ 1:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం, పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల గత కొన్ని రోజులుగా అసౌకర్యాల వలలో కూరుకుపోయింది. దానికి తోడు, యాజ మాన్య నిర్లక్ష్య ధోరణిపై, జిల్లా కలెక్టర్ కి మంద మర్రి పట్టణ ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక మందమర్రి శ్రీ చైతన్య స్కూల్‌లో వర్షం వస్తే నీరు నిలిచి పాఠశాల ప్రాంగణమంతా బురదగా మారి,



విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పాఠశాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక, పాఠశాల ప్రాంతమంతా జలమయమైందని, విద్యా ర్థుల తల్లితండ్రులు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన, స్కూల్ యాజమాన్యం పట్టించుకోవడం లేదని తెలిపారు. మరుగుదొడ్లు శుభ్రంగా.. లేక, నిత్యం మురుగువాసనతో ఉన్నాయన్నారు. ఈ విషయంపై రంజిత్ గౌడ్ స్కూల్ ఏజీఎం అరవింద రెడ్డికి కాల్ చేయగా.. ఫోన్ లిఫ్ట్ చేయలేదని తెలిపారు. ఐఎన్ టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ సూచన మేరకు, సోమవారం రోజున మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో మందమర్రి ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ కలెక్టర్ కుమా ర్ దీపక్‌కు శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు.

## కేసీఆర్ లక్ష కోట్లు దోచుకోడానికే 'కాళేశ్వరం' కట్టారు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్**

**జనం పవర్, రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1:** మాజీ సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకోడానికే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్‌లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీటితో మిడ్ మానేరు నిండితే కాళేశ్వరం నీళ్లతో నిండి పోయిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిడ్ మానేరు వద్ద ప్రెస్ మీట్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు అన్నీ ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పినవేనని అన్నారు. వారికి దమ్ము, ధైర్యం ఉంటే వాహనంలో కాళేశ్వరం తీసుకపోతానని సవాల్ చేశారు. గత పది సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ చేసింది ఏమిటంటే.. దళితులను ఇసుక లారీల కింద చంపించిండు, ఇసుక లారీలను ఆడ్డుకున్నవారిని ఇబ్బందులకు గురిచేసిండని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు గొప్పలు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.




కాంగ్రెస్ పార్టీని పాతాళ లోకం తొక్కుతామని మాటిమాటికి అంటుంటే ప్రజలే వారిని గత ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కారని వారు గుర్తు చేశారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్‌గౌస్ భాయ్, కాం గ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి, బండారి బాల్రెడ్డి, కదిరే శ్రీనివాస్ గౌడ్, మధు యాదవ్ గంట బుచ్చా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ అండ

**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 1:** జైపూర్ మండలానికి చెందిన సింగరేణి కార్మికుడు మణుగూరులో మృతి చెందిన కార్మికుడి కు టుంబాన్ని మాజీ ఎమ్మె ల్యే బాల్క సుమన్ పరామర్శించారు. మణుగూరులో ఇటీవల చెరువులో పడి మృతి చెందిన సింగరేణి కార్మికుడు సుంకరి శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సోమవారం పరామర్శించారు. జైపూర్ మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను విని వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి విషాదాలు మరెవరికీ జరగకూడదని, మీ కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



### కొత్తగూడెం ఎంఈఓగా

## బాధ్యతలు చేపట్టిన మధురవాణి

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** కొత్తగూడెం మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం కొత్తగూడెం ఎంఈఓగా మధురవాణి బాధ్యతలను చేపట్టారు. గత ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తించిన సంఘసేవకుడు డాక్టర్ ప్రభు దయాల్ గత నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నత అధికారులు కొత్తగూడెం ఎంఈఓగా మధురవాణిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన డాక్టర్ ప్రభు దయాల్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మధురవాణికి పూర్తి చార్జీని అప్పగించారు.



# వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా చేయాలి

- వరద నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- భారీ వర్షాలు, వరద సహాయంపై జిల్లా కలెక్టర్‌లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్




**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 1:** వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్య వేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు మాట్లాడుతూ ఆగస్టు26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డీ.సీ.పీ కరుణాకర్‌తో కలిసి పాల్గొన్నారు.

## రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు




**జనం పవర్, సారంగాపూర్, సెప్టెంబర్ 1:**సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని అలుగుల్ల మత్తడి బ్రిడ్జిపై భారీ వర్షాలకు వరద నీటిలో వచ్చిన చెత్త చేదారం చేరడంతో రెండు గ్రామపంచాయతీలకు రాకపోకలు నిలిచిపోయాయి. రేచపల్లి, మ్యాడారం తండా గ్రామాల మధ్య రాకపోకలు ఆగిపోయిన విషయం తెలియడంతో ఒర్రెలో వర్షపు వరద నీరు బయటకు వెళ్లకుండా తట్టుకున్న పిచ్చి మొక్కలను తుక్కును జేసిబితో శుభ్రంచేసే విధంగా సారంగాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ పనులు చేపట్టారు. రేచపల్లి మ్యాడారం గ్రామ ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేశారు.

## వేదమంత్రాలతో స్వామివారికి అర్చనలు



**జనం పవర్, జమ్మికుంట, సెప్టెంబర్ 1:**గణపతి నవరాత్రుల సందర్భంగా జమ్మికుంటలోని ధనాల కొండయ్య కాంప్లెక్స్‌లో వరసిద్ధి వినాయక వనిత సేవాసమితి ఆధ్వర్యంలో,మండపంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద సోమవారం కుంకుమ పూజలు నిర్వహించారు. వేదమంత్రాలతో స్వామివారికి అర్చనలు నిర్వహించగా భక్తులు దర్శనం చేసుకున్నారు.వర సిద్ధి వినాయక వనిత సేవా సమితి ప్రతినిధులు గర్రెపల్లి అరుణాదేవి, బి మహాలక్ష్మి,ఎ శ్రీలత,ఎం సుగుణ, వైజ్యోతిలు పాల్గొన్నారు.

## విద్య,రాజకీయాల్లో యువత ముందుకు రావాలి

### పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ




**జనం పవర్, పెద్దపల్లి, సెప్టెంబర్ 1:** హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ఎన్ఐ-ఎంఎస్ఎంఈ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ వైఐపి 2.0 రీజినల్ రౌండ్ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ముఖ్య అతిథిగా హాజరై హాజరై యువతకు విలువైన సందేశం అందించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ సమావేశాల్లో దేశ అభివృద్ధి,నాయకత్వం,కొత్త ఆవిష్కరణలపై యువత,నిపుణులు,వ్యాపారవేత్తలు కలిసి చర్చలు జరపనున్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమని,ఆధునాతన సాంకేతికతతో దేశానికి మేలుచేసే ఆవిష్కరణలు చేయాలని యువతను ప్రోత్సహించారు.పార్లమెంట్‌లో అనేకమంది యువ నేతలు ఉన్నారని గుర్తుచేస్తూ రాబోయే రోజుల్లో యువత ఉన్నత విద్యతో పాటు రాజకీయాల్లోనూ ఎదగాలని పిలుపునిచ్చారు.ఎంపీ వంశీ గారి సందేశం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## లండన్‌లో వినాయక నిమజ్జనం



**జనం పవర్, మంథని, సెప్టెంబర్ 1:** గణపతి నవరాత్రుల సందర్భంగా లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థులు ఆరు రోజులుగా గణపతిని పూజిస్తూ, పూజలు అందుకున్నారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేసి అనంతరం గణపతిని ఊరేగింపుగా నృత్యాలు పాటలు పాడుతూ తీసుకెళ్తూ అందరూ బాగుండాలని గణపతిని వేడుకుంటూ గణపతి బప్పా మోరయ్యఅంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో కంది అక్షయ్ రెడ్డి, త్రినాధ్, ఆకాష్, చరణ్, కావేరి, సాయి, ప్రేమ్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి




**జనం పవర్, జమ్మికుంట, సెప్టెంబర్ 1:** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో, మండల వనరుల కేంద్రం జమ్మికుంట ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి,జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకు మెమోరాండం అందించారు. ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ 2004 తర్వాత నియామకం కాబడిన ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నాయి.30 సంవత్సరాల పైన సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకుపెన్షన్ అందించకపోవడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దబ్బెట రవీందర్, పురుషోత్తంమూర్తి, మిడుదలనాగరాజు,రజాక్, సమ్మయ్య, దేవరాజ్,విఐఎమ్‌శ్రీనివాస్,మహేందర్,కరుణాకర్ రెడ్డి, రజని ,వైశాలి,హరీష్,వెంకటేశ్వర్లు,తిరుపతిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్ల వితరణ



**జనం పవర్ గంగాధర, సెప్టెంబర్ 1:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 50 జతల బూట్లు సోమవారం దాతలు, మాజీ ఉప సర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి-శ్రీనివాస్ దంపతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అనితకుమారి సమక్షంలో వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు నాగలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, జిల్లా దళిత మోర్చా నాయకులు ఎం. వినయ్ సాగర్, సామంతుల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, కట్ల శ్రీనివాస్, వేముల రాములు, దేశెట్టి మల్లారెడ్డి, శామంతుల మహిపాల్, మడ్లపల్లి రమణ, ఆకుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల్లో బాంబు డిస్పోజల్ తనిఖీలు



**జనం పవర్, గంగాధర, సెప్టెంబర్ 1:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గంగాధర మండలంలో గణేశ్ నిమజ్జన వేడుకల నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ బాంబు డిస్పోజల్ టీం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. గంగాధర పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని గణపతి మండపాలను పరిశీలిస్తూ బాంబులు, ప్రేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లేవని నిర్ధారించారు. ప్రజల్లో భద్రతాభావం పెంచడం, ఎటువంటి అపశ్రుతులు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో గంగాధర ఏఎస్సై భగవాన్ రెడ్డి, బాంబు డిస్పోజల్ టీం సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొని ప్రతి మండపాన్ని జాగ్రత్తగా పరిశీలించారు. అధికారులు ప్రజలు అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**జనం పవర్, జగిత్యాల, సెప్టెంబర్ 1:** ప్రభుత్వంపై పెన్షన్‌దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్‌కు లక్షల మంది తరలి రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. రాయికల్ మండల కేంద్రంలో శివాజీ రెడ్డి గార్డెన్లో జరిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. వికలాంగులకు రూ.6000/-లు, సమస్త చేయుత పెన్షన్ దారులకు రూ. 4000/-లు సెప్టెంబర్ 8 లోపేపెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వం నిలదీస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్య క్షుడు దుమాల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, రాయికల్ మండలం ఇంచార్జ్ నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్, దివ్యాంగుల మండల అధ్యక్షుడు సామర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిసాన్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు, మీసాల సాయిలు, బెక్కం వెంకటేష్, పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం




**జనం పవర్, కరీంనగర్, సెప్టెంబర్ 1:** కరీంనగర్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గణనాథుని ప్రతిష్ఠించి, కుటుంబసభ్యులు, సహచరులు కలిసి నిమజ్జనం చేయడం సంప్రదాయంగా కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర రాము, వీరస్వామి, ఆదర్శ్ కుమార్, వెంకటేష్ వర్మ, చెంద్రశేఖర్, శ్రీకాంత్, మహేందర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గణనాథుని నిమజ్జనంలో భాగంగా సీనియర్ లీడర్స్ నరేందర్‌రావు,రాజు, బాపురెడ్డి, తిరుపతి హాజరై భక్తి శ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఏజెంట్లు, ఆఫీస్ అసిస్టెంట్‌తో పాటు స్థానికులు కూడా విస్తృతంగా పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు.

## 3 నుంచి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు

**జనం పవర్,హుజురాబాద్, సెప్టెంబర్ 1:** సెప్టెంబర్ 3 నుండి 6 వరకు మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజురాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ 3 నుంచి 14, 17 సంవత్సరాల బాలబాలికల ఖోఖో, 4న కబడ్డి, 6నవాలీబాల్ అథ్లెటిక్స్ నిర్వహిస్తామన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తప్పకుండా హెచ్ఎం సంతకం చేయబడిన బర్త్ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డు ,జిరాక్స్‌ను తీసుకువచ్చి ఎస్‌జిఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ 8096791096ని సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరు నడవాలి



**జనం పవర్, మంథని, సెప్టెంబర్ 1:** ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరు నడవాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాకతీయ పాఠశాలలో పూజలు అందుకున్న గణపతిని వారు ఘనంగా నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా పట్టణ పుర వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్‌ని ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యంగా ప్రతి ఒక్కరు పండుగలు నిర్వహించుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో ఒకరికొకరు గౌరవించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కార్యక్రమంలో ఆటంకాలు ఉంటాయని అయినా విఘ్నేశ్వరుని పూజిస్తారని ఆయన పేర్కొన్నారు. పిల్లలంతా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాలయజమాన్యం కిరణ్‌రెడ్డి శ్రావణ్‌కుమార్‌రెడ్డి స్రవంతి, పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడలో పేదల ఆస్పత్రులు

**- ప్రేక్షక పాత్రలో అధికారులు**

**- పట్టించుకోని ప్రభుత్వం**



**జనం పవర్, వరంగల్ బ్యూరో:**
ప్రాణం అందరిదీ సమానమే.. ఇందులో ఎవరికి మినహాయింపు ఉండదు.. ఖర్చుతో కూడిన విలువైన వైద్యం కొనలేని పేదలు సర్కార్ ఆస్పత్రికి రోజూ వందల్లో వస్తుంటారు. తీరా వస్తే వారికి ఇక్కడి వైద్యం పెను సవాల్‌గా మారిందనే ఆరోపణలున్నాయి. కళ్లకు కనిపించిన మనిషి గుండే ఉన్నట్టుండి ఆగిపోతోంది. అయినా మనం చూస్తూ ఊరుకోవాల్సిన అచేతన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ప్రాణం పోసేవాళ్లే కరవయ్యారు కాబట్టి. తన దాకా వస్తే తెలియదన్నట్లు అందరిలో నిర్లక్ష్యం ఆవహించింది. ఏళ్లు గడుస్తున్నా నేతల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయనే విమర్శలున్నాయి. గుండె జబ్బుల కారణంగా రోజూ ఎందరో మృత్యువాత పడుతున్నారు. ఈ విపత్కర పరిస్థితిని పరిష్కరించాల్సిన పాలకులు చేష్టలుడిగి చూస్తున్నారే తప్ప యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం లేదనే అపవాదును మోస్తున్నారు. ఈ నేపథ్యంలో సౌకర్యాలు లేకపోయినా చాలీచాలని వైద్య సిబ్బందితో ఆస్పత్రులు మనుగడ సాగిస్తున్నాయి. కళ్లముందు వయసుతో సంబంధం లేకుండా చూస్తుంటే పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ నేపద్యంలో పేరు గొప్పా ఊరు దిబ్బా అన్నచందాన వరంగల్‌లోని వెయ్యి పడకల ఎంజీఎం ఆస్పత్రి, కాకతీయ వైద్య కళాశాల రూ.కోట్ల నిధులతో నిర్మించిన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో హృద్రోగ నిపుణులు లేకపోవడంతో రోగులు విలవిల్లాడి పోతున్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్న ఒకే ఒక్క వైద్యురాలు రోగులందరికీ దిక్కు కావడంతో ఆమెకు తలకు మించిన భారమవుతోంది. సాధారణ వైద్య విభాగానికి చెందిన పలువురు వైద్యులే వేడినీళ్లకు చన్నీళ్లు తోడులా కార్డియాలజీ విభాగంలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. కార్డియాలజీ విభాగంలో వైద్యురాలుతోపాటు మరో ఇద్దరు కాంట్రాక్టు వైద్యులు పనిచేస్తున్నారు. గతంలో ప్రఖ్యాత కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ అమరవాది ప్రభాకరా చారి ఎంజీఎం ఆస్పత్రిలో సుమారు 28 మంది రోగులకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి వాళ్లకు మరో జన్మను ఇచ్చారని పలువురు నేటికీ గుర్తు చేస్తుంటారు. ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా కొన్ని శక్తులు అడ్డుకున్నాయనే ఆరోపణలున్నాయి.

ఇదిలావుంటే గతంలో విధులు నిర్వహించిన సిటీ సర్జన్ డాక్టర్ ప్రభాకరా చారి హైదరాబాద్‌కు వెళ్లిపోవడంతో ఆ స్థానం నేటికీ పోస్టు భర్తీ కాలేదు. ఆస్పత్రిలో కార్డియాలజీ వైద్యుల కొరత తీవ్రంగా ఏర్పడింది. ఈ విభాగంలో జనరల్ మెడిసిన్ వైద్యులే ఎక్కువ శాతం రోగులకు వైద్య సేవలందిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. పదుల సంఖ్యలో వచ్చే రోగులలో సుమారు ఐదు నుంచి పది మంది కార్డియాలజీ వార్డులో చేరుతున్నారు

**ఇక్కడ మూడు రోజులు.. అక్కడ మూడు రోజులు**

గుండె జబ్బుల వార్డులో చేరే రోగులకు తప్పనిసరిగా ఈసీజీతోపాటు 2డీ ఈకో వంటి వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు కలిపి ఒకే టెక్నీషియన్ ఉండటంతో ఆయన అక్కడ మూడు రోజులు, ఇక్కడ మూడు రోజులు డ్యూటీలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గుర్తించి త్వరితగతిన ముగ్గురు 2డీ ఈకో టెక్నీషియన్లను నియమించాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. రోజు సుమారు వంద మంది రోగులకు 2డీ ఈకో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న టెక్నీషియన్ మిగతా వారికి తేదీలిచ్చి పంపిస్తున్నారని చెబుతున్నారు.

**ఏడాదైనా ఇటు చూడని ఆరోగ్య మంత్రి..**

సర్కార్ ఆస్పత్రుల తీరు ఇలా ఉంటే జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు సర్కారు ఆస్పత్రులను పట్టించుకున్న దాఖలాలు లేవు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నార పూర్తయినా నేటికీ ఆరోగ్య శాఖ మంత్రి ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. వసతుల లేమి, సిబ్బంది కొరతతో అల్లాడిపోతున్న సర్కారు ఆస్పత్రులను మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నారని బాధితులు విమర్శిస్తున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి తనిఖీ చేస్తే అనేక సమస్యలు దృష్టికి వస్తాయి. మరి మంత్రి ఎవరికీ చెప్పకుండా ఎలా వస్తారో చూద్దాం.

## కేసీఆర్, హరీష్ రావులకు తెలంగాణ సమాజం అండగా ఉంటుంది



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావులకు తెలంగాణ సమాజం అండగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ సోమవారం సిద్దిపేటలో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎవై నాయకులు గోదావరి జలాలతో అమరవీరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. రంగధాంపల్లిలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ ఇతర పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. తెలంగాణ జీవనధార కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చూసి రాష్ట్ర సాధన సాధించిన కేసీఆర్ హరీష్ రావులపై కాళేశ్వరంపై చేస్తున్న కుట్రలు చూసి అమరుల ఆత్మఘోషిస్తుం దన్నారు. తెలంగాణ తెచ్చినోళ్లపై నిందెలెందుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నిందలు, నిర్బంధాలు తప్ప ఏమీ లేవన్నారు. తెలంగాణ సమాజం మరోసారి మేల్కొనే సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు సన్నద్ధం కావాలన్నారు. పంచాయతీ ఎన్నికలకు పోతున్న బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎందుకోసమని కేసీఆర్, హరీష్ రావులపై శిక్ష వేస్తారని ప్రశ్నించారు. ప్రాణాలు ప్రాణంగా పెట్టి 14 ఏళ్ల తెలంగాణ కోసం పోరాడినందుకు కేసీఆర్‌కి శిక్ష వేస్తారా అని ప్రశ్నించారు. 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చినందుకు శిక్ష వేస్తారా. చెప్పులు లైన్లో పెట్టకుండా ఎరువుల కోసం లైన్లో నిలుచోకుండా పదేళ్ల ఎరువులు అందించినందుకు కేసులు పెడతారా అని అడిగారు. ఈ నిమిషానికి కాళేశ్వరం నీళ్లతోని పంటలు పడుతున్నాయన్నారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి, కరీంనగర్, వరంగల్, రాజన్న సిరిసిల్ల తదితర జిల్లాలకు తాగునీరు. సాగునీరు పరిశ్రమలకు నీరు అందిస్తున్న కాలేశ్వరాన్ని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన నింద నిలిచేది కాదని, ప్రభుత్వం కుట్ర కొట్టుక పోతుందన్నారు. అధికార మదంతో చేసే చిల్లర రాజకీయాలకు ఎవరు భయపడరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం



**జనం పవర్, భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1:** మండలంలోని గాంధీనగర్ గ్రామంలో బుర్ర సారయ్య ఇంటి సమీపంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద సోమవారం గజాననా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాణిక్యాపూర్, గాంధీనగర్ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద దాతలు కేతిరి శ్రీనివాస్ రెడ్డి -రమ దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నేత కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ వనపర్తి రాజయ్య, పంతంగి మొండి, పంతంగి వినయ్, ఆడెపు ప్రదీప్, చిదురాల కుమారస్వామి, రాజు, వీరగోని తిరుపతి, శ్రీనివాస్, హరీష్, కొక్కుల రామ్ లక్ష్మణ్, న్యాయవాది తాళ్లపల్లి కుమారస్వామి, ఉదయ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



**జనం పవర్, భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1:** వర్షాకాలంలో తరచూ వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రుబినా సూచించారు. సోమవారం భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం జరిగింది. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వంగర వైద్యాధికారి రుబినా మాట్లాడుతూ వర్షాకాలం రాగానే సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉంటుందన్నారు. ముఖ్యంగా జ్వరం, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులపై ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో చెత్త చెదారం, నీరు నిల్వ ఉండటం వంటి కారణాల వల్ల దోమల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా జ్వర పరీక్షలు, డీటీ, సీబీపీ, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా పరీక్షలు నిర్వహించడమే కాక అవసరమైన మందులు కూడా ఇచ్చారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి



**జనం పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 1:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సం ంక్షించాలని సిద్దిపేట వన్ టౌన్ ఎస్సై వాసుదేవరావు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఆవరణలో సోమవారం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ తో కలిసి వనమహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యమన్నారు. భావి తరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాట డానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరి గిందన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు నాటాడం చాలా ముఖ్యమన్నారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలన్నారు. భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం



**జనం పవర్, కోహెడ, సెప్టెంబర్ 1:** రైతులకు యూరియా పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ కోహెడ మండలం బస్వాపూర్ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు యూరియా కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. రైతులు రోజుల తరబడి ఎరువుల దుకాణాల చుట్టూ తిరిగినా ఒక్క యూరియా బస్తా దొరికే పరిస్థితి లేదన్నారు. రైతులు వ్యవసాయ పనులు వదులుకొని యూరియా బస్తాల కోసం ఉదయం నుంచి ఎరువుల దుకాణాల ముందు లైన్ లో నిలపడ్డా ఒక్క బస్తా దొరకడం కష్టంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతులకు సరి పడే యూరియాను తెప్పిస్తున్నామని చెప్పడం తప్ప చేసిందుమి లేదన్నారు. రైతులే స్వయంగా యూరియా కోసం రోడ్లు ఎక్కుతే ప్రతిపక్ష పార్టీలే రైతులను రెచ్చ కొడుతున్నాయని ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులను ఆదుకోవడం చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రి వర్గం లో కీలక పదవిలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఇక్కడ రైతులకు సరిపడే యూరియా అందించడం లేదన్నారు. కనీసం ఇప్పటికై నా మంత్రి పొన్నం ప్రభాకర్. పట్టించుకొని రైతు లకు యూరియాను అందించాలని కోరారు.

# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయొద్దు

**ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ రమేష్**



**జనం పవర్, వరంగల్, సెప్టెంబర్ 1:** పత్తి దిగుమతులపై విధిస్తున్న 11 శాతం సుంకాన్ని రద్దు చేయవద్దని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వీరగోని శంకరయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు, సోమిడి శ్రీనివాస్, జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, మైదం పాణి, ఓదెల రాజన్న, ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందన్నారు. రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందన్నారు. రైతులు మరిన్ని అప్పులకు గురవుతారని చెప్పారు. ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. పదకొండు సంవత్సరాల్లో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025లో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాల్‌కు రూ.2365 నష్టం కలిగిస్తున్నారన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు. ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఉందన్నారు. ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36 శాతం ఉంటుందన్నారు. ఎస్కేయం ఆధ్వర్యంలో ఈ నెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# మిలింద్ కళాశాల శంకుస్థాపన..

- నాగభీమ్ డైరీలో సెప్టెంబర్ 1
- కాలేజీకి 75 సంవత్సరాల చరిత్ర




**75 సంవత్సరాల క్రితం, భారతదేశ చరిత్రలో ఒక అద్భుత మైన రోజు. 1950 వ సంవత్సరం సెప్టెంబర్ 1న భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఔరంగాబాద్‌లోని మిలింద్ కళాశాలకు శంకుస్థాపన చేశారు. ఈ కళాశాల స్థాపన కేవలం ఒక విద్యా సంస్థ ప్రారంభం కాదు. ఇది అణగారిన, వెనుకబడిన వర్గాల వారికి ఉన్నత విద్యను అందించడానికి ఒక మహత్తరమైన ప్రయత్నం.**

(జనం పవర్, బైంసా)

మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో మిలింద్ కళాశాలని డా.బి. ఆర్. అంబేద్కర్ స్థాపించారు. బహుజనుల విద్యా హక్కులను పెంపొందించడం, సమాన అవకాశాలను అందించడం ఆయన ప్రధాన లక్ష్యం. అంబేద్కర్ పీపుల్స్ ఎద్యుకేట్ సొసైటీని నెల కొల్పి, అణగారిన వర్గాల వారికి విద్యావకాశాలను అందించడా



నికి కృషి చేశారు. విద్యా వ్యాప్తి కోసం డా. అంబేద్కర్ విరాళాలు సేకరించి, దాతల సహకారం పొందారు. ముఖ్యంగా, హైదరా బాద్ ఏడవ నిజాం, మీర్ ఉస్మాన్ అలీఖాన్, ఈ ప్రయత్నానికి మద్దతుగా 54 ఎకరాల భూమిని అంబేద్కర్‌కు కేటాయించారు. ఈ భూమిపై మిలింద్ కళాశాల ప్రారంభించ బడింది.

1950 సెప్టెంబర్ 1న, ఈ కళాశాల ప్రారంభోత్సవానికి భారత రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్‌ను ఆహ్వానించారు. ఈ ఘట్టం కేవలం విద్యా వ్యవస్థ స్థాపన మా త్రమే కాదు, సాంఘిక సమానత్వం, సామాజిక మార్పు, బహుజనుల అభివృద్ధికి ఒక ప్రతీకాత్మక క్రమంగా నిలిచింది.

మిలింద్ కళాశాల స్థాపనతో, అంబేద్క ర్ తన కృషి ద్వారా విద్యావకాశాలు అన్ని వర్గాల వారికి సమానంగా అందించాలన్న ఆశయమే. ప్రస్తుతం విద్యారంగంలో స మానత్వం సాధించడం, సామాజిక ముం దడుగులు వేయడం, శ్రామిక, అణగారిన వర్గాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన నెట్‌వర్క్‌గా నిలిచింది. మనం ఈ ఘట్టా న్ని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఇది భారతదేశంలో విద్యా సమానత్వానికి, బహుజనుల హక్కుల కోసం వేసిన తొలి అడుగు. ఈ ఘట్టం మనందరికీ ఒక స్ఫూర్తిగా ఉంటుంది.

# వరద నీటిలో నేషనల్ హైవే

- దుకాణాల ముందు నిలిచిన వరద నీరు
- ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** వాన కురిసిందంటే... ఇక్కడి ప్రాంత వాసులకు టెన్షన్ మొదలవు తుంది.. ఈ టెన్షన్ వర్షాకాలం పోయేంత వరకు ఉంటుంది.. ప్రతి ఏడాది వర్షాకాలం ఇక్కడి వారికి గోస తప్పడం లేదని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ ప్రాంతంలో ఉన్న చింతల చెరువు ప్రతి ఏడాది వర్షాకాలం సమయంలో దడ పుట్టిస్తుం టుంది. భారీ వర్షాలు కురిస్తే చింతలచెరువు నుండి ఆ నీరంతా కాలువ ద్వారా విద్యానగర్ కాలనీ నేషనల్ హైవే మీదికి వస్తుం టుంది. కాల్వ వరద నీరు సాఫీగా పోయేందుకు డ్రైనేజీ సిస్టం సరిగా లేకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడల్లా విద్యానగర్ కాలనీ చెరువుగా మరి ఇటు వ్యాపారస్తులకు అటు ప్రజలకు వాహనదారు లకు అసౌకర్యం ఏర్పడుతుంది.

ఈ సమస్య ఎన్నో ఏండ్లుగా ఉన్నప్పటికీ పరిష్కరించే నాథుడే కరువయ్యాడు. చింతలచెరువు అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు వరద నీరు రోడ్డుపై రాకుండా చూడాలని కోరుతూ గతంలో పలువురు పలుమార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడం విచారకరం.

**చెరువుగా మారిన విద్యానగర్ కాలనీ బీట్..**

వర్షాలు కురిసినప్పుడల్లా విద్యానగర్ కాలనీ బీట్ చెరువుగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం వల్ల విద్యానగర్ కాలనీ నేషనల్ హైవే రోడ్డు నీట మునిగి చెరువుగా మారింది. రోడ్డుపై నిలిచిన వరద నీటిలో నుండి ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తున్న సమయం లో ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ మొత్తంలో వరద నీరు నిలిచి ఉంటే సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తుంది. అంతేకాకుండా బస్సులు రాకపోకలతో రోడ్డుపై నిలిచిన వరద నీరు చిమ్మి వచ్చే వారి మీద పడుతున్న పరిస్థితి నెలకొంది. చింతలచెరువు తూము లను ఆక్రమించడం వల్లనే ఈ సమస్య ప్రతి ఏడాది వస్తుందని కొంతమంది బహిరంగంగా ఆరోపిస్తున్నారు. చెరువు తూములు కబ్జాకు గురి కావడం, డ్రైనేజీ సదుపాయం అధ్వానంగా ఉండడం వల్ల వానొస్తే తిప్పలు తప్పడం లేదని ప్రజలు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల ముందు కూడా వరద నీరు నిలిచి ఉండడం వల్ల వ్యాపారాలు సరిగ్గా సాగని పరిస్థితి నెలకొనడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చింతలచెరువుతో సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయండి

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు కేకే శ్రీను, పూనెం శ్రీను పిలుపు నిచ్చారు. ఈ నెల 3న భద్రాద్రి జిల్లా చం ద్రుగొండ మండలం దామరచర్లలో నిర్వ హించే సీఎం బహిరంగ సభను విజయ వంతం చేయాలని కోరుతూ సోమవారం చుంచుపల్లి మండలం ధన్‌బాద్, రుద్రం పూర్, గౌతమ్‌పూర్, పెనగడప, 3ఇం క్లైన్, ప్రశాంతి నగర్, చుంచుపల్లి తండా తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వ హించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సీఎం బుధవారం చండుగొండ మం డలంలోని బెండలపాడులో ఇంద్ర మహిళ గృహప్రవేశం కార్యక్రమం, దామరచర్ల లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. సభకు ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తీసు కువెళ్లేలా కృషి చేయాలన్నారు.

# గురువుల బాటలోనే పయనిస్తాం

- సేవే లక్ష్యంగా ముందుకు పోతాం
- చదువును నేర్పిన గురువులకు ఘన సన్మానం



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటీడీఏ ప్రాం తాలకు చెందిన ఆయా యాజమాన్యాలలో పనిచే స్తున్న ఉపాధ్యాయులంతా కొత్తగూడెం ఆనంద ఖని పాఠశాలలో సమావేశమై సమైక్యతను చాటారు. కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి పూర్వ గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం ప్రిన్సిపాల్‌గా పని చేసిన డాక్టర్ ప్రభుదయాల్ పదవి విరమణ సందర్భంగా పై వారంతా ఒకచోట చేరారు. ఈ సందర్భంగా తమ పూర్వ గురువులు డాక్టర్ ప్రభు దయాల్, ఉమామహేశ్వర రావు, సుధాకర్‌లతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో నాడు సుశిక్షితులై నేడు ఆయా ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమ పూర్వ కుటుంబ స్థితి దయనీయంగా ఉండేదని భద్రాచలం బిఇడి కళాశాలలో నాటి సిబ్బంది ప్రభుదయాల్, ఉమామహేశ్వర రావు, సుధాకర్ తదితరుల శిక్షణతో ఉత్తమ ర్యాంకులతో ఆయా డీఎస్సీల్లో ఉత్తీర్ణత సాధించి ఇప్పుడు ఆర్థికంగా నిల దొక్కుకుని ఉపాధ్యాయ వృత్తిని చక్కగా నిర్వహిస్తు న్నామన్నారు. ప్రిన్సిపాల్‌గా అన్ని విద్యా విషయా లలో తోడ్పాటును ఇచ్చినందున కృతజ్ఞతలు తెలి పారు. శ్రీకాకుళం, పాడేరు, రంపచోడవరం, శ్రీశై లం, ఏటూరునాగారం, ఉట్నూరు, భద్రాచలం ఐటీడీఏ ప్రాంతాలకు చెందిన గిరిజన ఉపాధ్యా యులు వందల సంఖ్యలో చేరి అప్పటి ప్రిన్సిపాల్, కొత్తగూడెం ఎంఈఓ పదవి విరమణ చేసిన సంద ర్భంగా వారి వారి అనుభవాలను పంచుకుంటూ ఈ స్థితిలో ఉండడానికి గిరిజన బిఇడి కళాశాలలో నాడు పొందిన శిక్షణ ప్రభావమేనని తెలుపుతూ డాక్టర్ ప్రభుదయాల్ ను స్వచ్ఛందంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు తారాసింగ్, మోహన్‌రావు, నరేష్, నరసింహారావు, శంకర్, రిచ్చిలు పర్యవేక్షించారు.

కాగా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని భవిష్యత్తు నిర్మాణాన్ని నిర్ణయిస్తుందనీ అందుకే అంకితభావంతో విలువలతో విధులను నిర్వర్తించా లని డాక్టర్ దయాల్ ఉద్బోధించారు. చిన్నారులు దేవతలతో సమానమంటూ వారి ఉన్నతికై కృషి చేయాలన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశానికి గడువు పెంపు

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశ గడు వును ఈ నెల 12వ తేదీ వరకు పెంచినట్లు శ్రీరామచంద్ర కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పద్మ, కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ సోమవారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీలో ప్రవేశానికి ఇంటర్ ఐటిఐ డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాల్సిందిగా కోరారు. ఈ సంవత్సరం నుండి కోయ, చెంచు, ట్రాన్స్‌జెండర్, దివ్యాంగులకు ఉచితంగా అడ్మిషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఫీజు గడువు ఈ నెల 12వ తేదీ వరకు ఉన్నట్లు తెలిపారు.

## కుంటాల ఎమ్మార్వో, ఎంపీడీవోను కలిసిన ఆత్మ డైరెక్టర్ మహేందర్

**జనం పవర్, బైంసా, సెప్టెంబర్ 1:** ఆత్మ డైరెక్టర్ మహేందర్ కుంటాల ఎమ్మార్వో, ఎంపీడీవోలను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాలతో కుంటాల మండలంలో పంట, ఆస్తి , రహదారుల నష్టాలు జరి గాయని, రైతులకు నష్టపరిహారం అందించి న్యాయం చేయాల ని కుంటాల ఎమ్మార్వో వనజకు వినతి పత్రం అందజేశారు. రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డ్ అందేటట్లు చూడాలని, లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లు వచ్చేటట్టుగా చూడాలని కోరారు. వరద నీటితో ప్రధాన రహదారులు లింబా (కే ) నుండి లింబా (బి) మీదుగా ఓలా గ్రామానికి వెళ్లే దారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈ రహదారులను వెంటనే మరమ్మ తులు చేయించాలని కుంటాల మండల ఎంపీడీవో కమల్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులు త్వరలోనే సర్వే చేయించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు, బద్దం శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి వితరణ



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** ఇటీవల అకస్మాత్తుగా మృతిచెందిన ఆటో వర్కర్స్ యూనియన్ కొత్తగూ డెం జిల్లా ఉపాధ్యక్షుడు సూరిమేని జనార్ధన్ కుటుంబానికి యూనియన్ సభ్యులు రెండు క్వింటాళ్ల బియ్యం సోమవారం అందజేశారు. రామవరం ఆటో అడ్డ అధ్యక్షుడు జలీల్, మాతా శిశు అడ్డ అధ్యక్షుడు బడుగు భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, సీనియర్ డ్రైవర్లు హమీద్, బాబుఖాన్, హరినాథ్, జాని, సందే శ్రీనివాస్, భాషా, బస్తీ పెద్దలు మునిగడప వెంకటేశ్వర్లు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు పంటలను పరిశీలించిన బాల్క సుమన్

**జనం పవర్, జైపూర్, సెప్టెంబర్ 1:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో ముంపునకు గురైన పంటలను మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాళేశ్వరం వలన వరదలు వచ్చాయని చేసిన ప్రచారం అంతావట్టిదేనని, ఇప్పుడు ప్రాజెక్ట్ గేట్లు తెరచినా వరదలు వచ్చాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండలం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సమస్యలపై పోరుబాట

**7న జరిగే సదస్సును జయప్రదం చేయండి: ఐఎఫ్‌టీయూ నేత అనురాధ**




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరు తూ ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 7న సుందర య్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఉపాధ్య క్షులు జి.అనురాధ, జె.సీతారామయ్య పిలు పునిచ్చారు. సోమవారం కొత్తగూడెం రైటర్ బస్తీలో ప్రచార కార్యక్రమం కొత్తగూ డెం ఏరియా కార్యదర్శి ఎన్.సంజీవ్ అధ్య క్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతం లో పర్మినెంట్ ఉద్యోగాలను పెంచుకోవా ల్సిన తరుణంలో కాంట్రాక్ట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని, అందులో భాగం గానే సింగరేణిలో 1,42,000 మంది ఉన్న కార్మికులు నేడు 42,000కు కుదించబ డ్డారని తెలిపారు. గతంలో 5000 ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పుడు 35 వేలకు పెరిగారని అన్నారు. కాంట్రాక్టర్, ఔట్సో ర్సింగ్ కార్మికులకు కనీసం పిఎఫ్, ఈఎస ఐ, సమాన పనికి సమాన వేతనం, పని గంటల విధానాలు, లాభాల బోనస్‌లు ఇచ్చే పరిస్థితిలో లేవని అన్నారు. అంగ న్వాడి హెల్త్ వర్కర్ల, స్కీం వర్కర్ల సమస్యలు అలాగే ఉన్నాయని వారిని ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించే పరిస్థితిలో లేరన్నారు. ఈ నెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సుకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అప ర్ణ, టి.శ్రీనివాస్, జాతీయ నాయకులు బా లన్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొం టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిం గరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు, యన్.సంజీవ్, కరుణ, నాయకులు నాగ లక్ష్మి, సంధ్య, కృష్ణ, నరసింహ, కొండల రావు, రాధా, పుష్పరాజు, మణెమ్మ, రాజే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 6న అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలు

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలను ఈ నెల ఆరవ తేదీన నిర్వహిస్తున్నట్లు శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్‌లో ఒకటి డైరీ సైన్స్ లో ఒకటి ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. పైన తెలిపిన సబ్జెక్టులకు ఈ నెల ఆరవ తేదీ లోపల బయోడేటా ఫామ్‌ను రామచంద్ర కళాశాలలో అందజేయవలసిందిగా కోరారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు పీజీలో 50 శాతం, బీసీ, ఓసీ అభ్యర్థులకు పీజీలో 55 శాతం ఉండాలని, పీహెచ్‌డీ లేదా నెట్ లేదా సెట్ ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఉం టుందని తెలియజేశారు.

## డ్రైనేజీ ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** చెరువుని తలపించే విధంగా విద్యానగర్ ప్రధాన రహదారి ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రెండు రోజుల నుండి కురు స్తున్న భారీ వర్షాలకు చెరువుని తలపించే విధంగా మారిన విద్యానగర్ ప్రధాన రహదారిని సీపీఎం బృం దం సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతలచెరువు నుండి వస్తున్న వరద రామవరం గోధుమ వాగులో కలవ కుండా డ్రైనేజీలు ఆక్రమించి బిల్డింగులు నిర్మించడం వలన నడిరోడ్డు మీద నీళ్లు నిలుస్తున్నాయని అన్నారు. దీంతో ప్రయాణికులు, చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ అధికా రులు పరిశీలన చేయకుండా అనుమతులు ఇవ్వడం వలన డ్రైనేజీలు కూడా ఆక్రమించి బిల్డింగులు నిర్మిం చారని దీనివలన గోధుమ వాగులో కలవాల్సిన నీరు నడి రోడ్డుపై నిల్వ ఉంటుందని ఆయన తెలియజే శారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు కడుతున్నప్పటికీ అధికా రులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికా రుల నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీలను సైతం ఆక్రమించి ఇల్లు కడుతున్నారని దీనివలన నీళ్లు ఇళ్లలోకి చేర డంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంచాయతీ అధికారి స్పందించి డ్రైనేజీలపై నిర్మించిన బిల్డింగ్లను తొలగించా లని డ్రైనేజీలు నిర్మించి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుం డా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, సీని యర్ నాయకులు కె హెచ్ ప్రసాద్ ఎం.ఎస్ ప్రకాష్, టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ, ప్రమోద్, సతీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన.. ట్రాఫిక్ డైవర్షన్

**కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**



**జనం పవర్, భద్రాద్రి, కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** ఈ నెల మూడో తేదీన చంద్రుగొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. వీఎం బంజర నుండి చంద్రు గొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలని సూచించారు. అదే విధంగా కొత్తగూడెం నుండి వీఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులు జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు మీదుగా బంజర వైపు ప్రయాణించాలని కోరారు. ఇట్టి ట్రా ఫిక్ డైవర్షన్ మూ డవ తేదీన ఉద యం 10 గంటల నుండి సాయం త్రం 5 గంటల వరకు ఉంటుం దని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన సంద ర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా పోలీ సులు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్‌ను గమనించి ప్రజలు సహకరించాలని డీఎస్పీ కోరారు.



# శ్రీదేవి హిట్ సినిమా రీమేక్‌లో జాన్వీకపూర్!

శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రీమేక్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.

## అనుష్కతో రానా ఫోన్ ఇంటర్వ్యూ

### వచ్చే ఏడాది నుంచి వరుసగా సినిమాలు చేస్తా!

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పిస్తారు అనుష్క ఇప్పుడు 'ఘాటీ' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. చింతకింది శ్రీనివాసరావు కథ అందించారు. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ''ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుంది'' అని చెప్పారు. 'ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోంది' అని రానా అడగ్గా దానికి స్వీటీ నవ్వుతూ బదులిచ్చారు. ''మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తాను'' అని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీవలే చెప్పిన విషయం తెలిసిందే.





## స్పోర్ట్స్



# రోహిత్.. రైట్ రైట్

టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సహా పలువురు భారత క్రికెటర్లు ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 9న ఆరంభమయ్యే టీ20 ఆసియాకప్ కోసం గిల్ త్వరలోనే దుబాయ్ బయలుదేరనున్నాడు. అతడి సహచరులు బుమ్రా, జితేశ్ శర్మ కూడా ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గారు. జ్వరం కారణంగా దులీప్ ట్రోఫీ నుంచి వైదొలగడంతో గిల్‌కు పరీక్ష తప్పనిసరైంది. సిరాజ్, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నట్లు తెలుస్తోంది. వీళ్లలో జైస్వాల్, సుందర్ ఆసియాకప్‌నకు స్టాండ్‌బైలుగా ఉన్నారు. ఆసియాకప్ జట్టులో ఉన్న అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, రియాన్ పరాగ్ (స్టాండ్‌బై) వంటి ఇతర ఆటగాళ్లకు ప్రత్యేకంగా ఫిట్‌నెస్ పరీక్ష అవసరం లేకపోయింది. వాళ్లు తమ తమ జోన్ల తరఫున దులీప్ ట్రోఫీ క్వార్టర్‌ఫైనల్స్ ఆడడమే అందుకు కారణం.

# బీసీసీఐ మెంటార్‌షిప్ వార్తలు.. 'అసలు ధోనీ ఫోన్ లిఫ్ట్ చేస్తాడా?'



'భారత అత్యంత విజయవతమైన సారథి ఎంఎస్ ధోనీ(MS Dhoni)ని మెంటార్‌గా నియమించుకొనేందుకు బీసీసీఐ ఆసక్తి చూపిస్తుంది'.. ఇదీ తాజాగా వైరల్ అయిన వార్త. గతంలోనూ (2021 టీ20 ప్రపంచకప్) కొన్ని రోజులపాటు మెంటార్‌గా ధోనీ వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి అతడికే ఆ బాధ్యతలు అప్పగించాలనేది బీసీసీఐ ఆలోచన అన్నట్లుగా కథనాలు వచ్చాయి. మరి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఏమంటాడో కూడా ఆసక్తికరమే. ఇలాంటి సమయంలో భారత మాజీ ఆటగాడు మనోజ్ తివారీ చేసిన కామెంట్లు వైరల్‌గా మారాయి. అసలు ధోనీ ఫోన్ అయినా ఎత్తుతాడా? అంటూ మనోజ్ వ్యాఖ్యానించాడు. ''కాలమే సమాధానం చెబుతుంది. ధోనీకి బీసీసీఐ ఆఫర్ ఇవ్వాలని అనుకున్నా సరే.. కనీసం అతడు ఫోన్ అయినా లిఫ్ట్ చేస్తాడా? అనేది నా అనుమానం. ఎందుకంటే ఫోన్‌లో అతడిని కలవడం చాలా కష్టం. ధోనీ నుంచి మెసేజ్ రూపంలో రిప్లయ్ రావడం కూడా అరుదే. ఈ విషయాన్ని కొత్తగా నేను చెప్పడం లేదు. ఇప్పటికే చాలామంది ప్లేయర్లు ఆయా సందర్భాల్లో చెప్పారు. అసలు మెసేజ్‌లు కూడా అతడు చదువుతాడో?లేదో కూడా తెలియదు'' అని తివారీ తెలిపాడు.

**జట్టుకు చాలా ప్రయోజనం..**

''ఫస్ట్ ధోనీ ఆఫర్‌ను ఓకే అనడంపై ఇప్పుడే అంచనా వేయలేం. అయితే, మెంటార్‌గా వస్తే మాత్రం టీమ్‌ఇండియాకు చాలా బెనిఫిట్. అతడి కెప్టెన్సీ అనుభవం, వ్యూహాలను అమలు చేయడంలో చురుకుదనం మేలు చేస్తాయి. ఇప్పుడున్న క్రికెటర్లతోపాటు రాబోయే యువ ఆటగాళ్లూ అతడికి గౌరవం ఇస్తారు. గౌతమ్ గంభీర్ - ధోనీ కలిసి పనిచేయడం కూడా చూడదగ్గదే. జట్టు మరింత పదునుగా మారే అవకాశం ఉంది'' అని మనోజ్ తివారీ వ్యాఖ్యానించాడు.

PRINTED PUBLISHED,OWNED BY G.THIRUPATHI,PRINTED AT SRK PRINTERS (V)KOKKERAKUNTA (M)RAMADUGU (D)KARIMNAGAR 505001.TELANGANA,
PUBLISHED FROM H.NO 10-6-219, KISAN NAGAR,KARIMNAGAR 505001,TELANGANA.RNI NO TEL TEL/2016/69862, EDITOR:BANDARI MARUTHI.